# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES






Tuesday 2-04-2024 Vol: 20 Issue: 4 Pages : 2 Rs 6.00






# The Discrimination Againt Women Police


## Women Police Facing Lot Of Professional Problems

- Rulers shall take steps to solve them
- Required funds shall be released for women police stations
- Why male domination in women police stations?
- Still women facing discrepancy in this developed society
- In scorching son women police doing duties along with male
- Not getting proper respect in the department
- Disparities prevail in high level also.




Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888



HYDERBAD,NETIDHATHRI:

Generally we have a strong opinion on police that they always be merciless and stubborn in their nature. But when we look at other angle, there is strength, brevity and belief behind police. When any person in society wants to move with self confidence and brevity there must require the presence of police behind him. Then only confidence increases in such persons and can be able to move their steps forward with much more firmness. Whenever we face injustice, our first approach is towards police only. Any time any place, only police stand in support of victims. There are number of young people in our society always dreams to become police. The uniforms they wear represent the steadiness, dignity and integrity of the police. In a

2 లో

Scan QR to hear and read this news in our Netidhatri





# The Discrimination Againt Women Police

## Women Police Facing Lot Of Professional Problems



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888





HYDERBAD,NETIDHATHRI:

Generally we have a strong opinion on police that they always be merciless and stubborn in their nature. But when we look at other angle, there is strength, brevity and belief behind police. When any person in society wants to move with self confidence and brevity there must require the presence of police behind him. Then only confidence increases in such persons and can be able to move their steps forward with much more firmness. Whenever we face injustice, our first approach is towards police only. Any time any place, only police stand in support of victims. There are number of young people in our society always dreams to become police. The uniforms they wear represent the steadiness, dignity and integrity of the police. In a diversified society every person has his own aspirations. So, all the people may not show interest on police profession. Everybody has his own likes and dislikes. Those who have an attitude to serve the society as well as country only choose police profession. No police can say that he selected for the post in unsolicited manner. We can't find anybody saying, 'I got this post in unavoidable circumstances'. Ninety percent in this profession boldly say that, they have chosen this way as their goal and relentless hard work only made them to select. That is the greatness and uniqueness of the police profession. Discrimination is like black mark on white paper. In this disciplined profession there is no place for disparities. But, when we observe the style of working of women police, it will become crystal clear that they are being subjected to discrimination. They have been continuing in the profession just by bearing the day to day problems. Either man or woman entered into this profession with clear vision and by keeping it as their bold target.

### Discrimination in police department is common

Even in the position of SP and above rank women officers' also have been subjected to discrimination even they are doing their duties in equal efficiency along with their fellow police officers. After reaching one stage they are being kept off from climbing the promotion ladder even they have ability and eligibility to get higher posts. Can you show any woman police officer reached to the level of DGP? Whereas, women IAS officers are getting timely promotions and even reaching to the highest position like Chief Secretary and getting retirement from such levels. But in Police Department till now there is no single incident that a woman officer raised to DGP level. In previous governments then Chief Ministers were not willing to give the portfolio of Home Minister to a woman. But Dr. Y.S. Rajasekhar Reddy for the first time gave Home Ministry to Sabita Indrareddy. Since then some women police officers had given promotions up to some level but no one reached to DGP level. In our police system women officers never lag behind in doing their duties efficiently along with their fellow police officers. Why doesn't the rulers show interest to solve the 'discrimination' problem prevail in police department? Even in those states where women Chief Ministers ruled, this disparity continued and they never shown interest to took any steps to recognise the hard working nature of women police officers. At every level woman police officers have been facing discrimination with the patriarchal way of thinking that deeply rooted in the department. This shows the real stage where we are? When we observe, in every department employees either men or women have freedom to question the injustice or discrimination happened against them. They explain media about the injustice caused to them and even don't hesitate to complaint about it in police station. But we won't see such incidents of those women officers raising their voice against the injustice causing to them in the department. The prevailing system is not giving them a chance and even if they resort to question, higher officials won't heed them showing the cause of discipline. In the name of loss of prestige higher officials shun such voices. Why this disparity only on women in this department? Can the department give a chance to women to detail their troubles facing? How long these disparities continue against women police officers? This is nothing but suppression of their rights. Who can stand in favour of such officers who have been facing miseries in the department?

### Till now no discussions held on problems of women police

Nature created two types of living beings. One is male and other one is female. When we keenly observe in lowest animals, some specific importance to female is seen. Even in ant, bee like living creatures' female one has given greatest importance. Queen bee, Queen Ant exercises their full control on remaining one. Only female tiger participate in hunting. Then why this disparity is prevailing in this human society which we consider as highly developed against women? Do you know how women constables treated in police stations and how they are called by their higher officers? In behind the wall of prestige all such atrocities are being buried under the base of discipline. In any posts women appointed means they have required qualification and equally participated in competition and finally selected with their hard work. Then, what sin they have committed to face such discrimination? It is not good for the officers to reason out such disparities are very common. The police system which created to protect the people in the society from any type of discrimination and harassments itself remains epicentre for such inflictions is really pitiable. This is nothing more than deceiving ourselves.

### Duties in women police station shall be given to them

Why male CIs and SIs are being posted in women police stations? Is there is no availability of women CIs or SIs? Why they have been denied postings in those police Stations? Entrusting traffic duties to women police is nothing but discrimination and like punishment imposed on them. This is also one type of physical harassment causing to them. A male police have facilities to rectify his naturally caused problems. Where as a female police won't have such chances. They have to stay till their duty ends. That means once they keep their foot out of their home, till reaching they have no option to solve their natural problems. Every day we use to hear the health principles explained by Manthena Satyanarayana. As per his directions, every day average human being requires two litres of water for their body requirements. Even doctors also suggest drinking more water. The women in traffic section can't drink more water. With this blood becomes more concentrated and Blood pressure and sugar complaints may arise at early ages. In these circumstances Women CIs and SIs shall be posted in women police stations. Then only their problems get solved. Present Government shall require responding positively in this regard. For this purpose entire police system requires enlightenment regarding to women police problems. Only discussions can't bring changes in the system. There shall be an action plan and require sincere implementation. Unfortunately for the programmes organised on women's day celebrations, women police only entrusted the responsibilities of security. Now it is needed for those who are in higher positions in the government to take actions in favour of women police who are still not getting proper treatment in doing their jobs.

Scan QR to hear and read this news in our Netidhatri

# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తా నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



మంగళవారం | 2-04-2024 | సంపుటి : 20 | సంచిక : 4 | పేజీలు : 10 | రూ॥ 6.00





# ప్రాంతీయ పార్టీలదే పై "చేయి"!

## నేటిధాత్రి,డి.ప్యాక్ Pac solutions MUMBAI సర్వేలో వెల్లడౌతున్న వాస్తవం




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


- కేంద్రంలో ప్రాంతీయ పార్టీలే కీలకం.
- బీజేపీ సొంత మెజారిటీ కష్టం.
- కాంగ్రెస్ కు ఎంతో కొంత మరుగైన ఫలితం.
- గతం కన్నా మంచి స్థానాలు కాంగ్రెస్ కైవసం.
- ప్రాంతీయ పార్టీలతోనే జాతీయ పార్టీల మనుగడకు మార్గం.
- ప్రాంతీయ పార్టీలను మింగడం అసంభవం.
- పదేళ్ళ పాలన తర్వాత మిగిలేది పరాభవం.
- మూడోసారి బీజేపీకి వచ్చినా ప్రాంతీయ పార్టీలే ఆధారం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

హైదరాబాద్,నేటిధాత్రి: పార్లమెంటు ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్ది కేంద్రంలో ఏ పార్టీ గెలుస్తుందనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. దేశ వ్యాప్తంగా అనేక సర్వేలు జరుగుతున్నాయి. వాటిలో కొన్ని బిజేపి గెలిచే అవకాశముందని, ఎన్డీయే కూటమికి గెలువొచ్చని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. మరికొన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద పార్టీగా అవతరించే అవకాశాలున్నాయంటున్నాయి. అయితే ఇండియా కూటమిలో ఎక్కువ పార్టీలు వుండడం మూలంగా ఆ కూటమే

10 లో

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

మంగళవారం 2-04-2024 సంపుటి : 20 సంచిక : 4 పేజీలు : 10 రూ॥ 6.00



## ఏపీ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఖరారు

### నేడు అధికారికంగా ప్రకటించే ఛాన్స్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడే అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లు సమాచారం. 117 అసెంబ్లీ స్థానాలకు, 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ జాబితాను మంగళవారం అధికారికంగా ప్రకటించనున్నట్లు ఏపీ కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఇక సీనియర్ నేత, మాజీ పీసీసీ రఘువీరా రెడ్డి ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నట్లు సమాచారం. అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనని, కేవలం ప్రచారంలో మాత్రమే పాల్గొంటానని రఘువీరారెడ్డి అధిష్టానానికి చెప్పినట్లు సమాచారం. ఇక కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ షర్మిల పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కాకినాడ నుంచి పల్లం రాజు, బాపట్ల నుంచి జేడీ శీలం, రాజమండ్రి నుంచి గిడుగు రుద్రరాజు పోటీ చేయనున్నట్లు సమాచారం.



# రేవంత్ జర జాగ్రత్త...

## కాంగ్రెస్‌లోనే ఏక్‌నాథ్ షిండేలు

- లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు..?
- మీకు ప్రమాదమంతా నల్లగొండ, ఖమ్మం బాంబులతోనే ఉంది..
- ఒక్క ఓటు కాంగ్రెస్‌కు వేసినా అది బీజేపీకి పోతుంది..
- కేసీఆర్ పర్యటన భయంతో.. నీళ్లను ఎత్తిపోస్తున్నారు..
- రైతాంగానికి ధైర్యం చెప్పే బాధ్యత ప్రభుత్వానికి లేదా..?
- కరెంట్‌పై ఉత్తమ్ అవాస్తవాలు.
- రాష్ట్ర మంత్రులకు దమ్ముంటే.. కరెంట్ కోతల్లేవని రైతుల ముందు చెప్పాలి.. కేటీఆర్ సవాల్







## ఖరారు కానున్న 4 కాంగ్రెస్ ఎంపీ సీట్లు

- ఢిల్లీ చేరుకున్న రేవంత్,భట్టి విక్రమార్క
- ఖమ్మంపై పలువురి నేతల పట్టు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించాల్సిన నాలుగు ఎంపి స్థానాలు కాకరేపుతున్న వేళ సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు ఢిల్లీ చేరుకున్నారు. సీట్లపై కాంగ్రెస్

5 లో

కాంగ్రెస్ పాలనతో మోడీ పాలనను

## పోల్చుకోండి

- దేశంల ఎంతగా పురోగమించిందో గమనించండి
- మోడీ వచ్చాకనే ప్రపంచంలో గుర్తింపు వచ్చింది
- దేశ అభివృద్ధి కోసం బిజెపికి ఓటేయాలి
- ఓటర్లను కోరిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
గత కాంగ్రెస్ పాలనతో 10 ఏళ్ల మోడీ పాలనను పోల్చుకుని బిజెపికి ఓటేయాలని తెలంగాణ బిజెపి

5 లో



## బీజేపీ మతోన్మాదాన్ని అడ్డుకోవడమే లక్ష్యం

### అందుకే కాంగ్రెస్‌లో చేరామన్న కడియం

**హనుమకొండ,నేటిధాత్రి:**
భాజపా మతోన్మాదాన్ని అడ్డుకోవడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లౌకికవాదాన్ని

5 లో

మోడీ ఫోటో పెట్టుకుంటే

## గెలవలేరు

- అందుకే రామజపం చేస్తున్న బీజేపీ
- కరీంనగర్ అభివృద్ధికి బండి చేసిందేమీ లేదు
- మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు

**సిద్దిపేట,నేటిధాత్రి:**
పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నేతలు ప్రధాని మోదీ ఫొటోతో గెలిచే పరిస్థితిలో లేరని..అందుకనే అయోధ్య రాముడి ఫొటోతో ప్రచారం చేసుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రామజపం చేస్తున్న

5 లో



## రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో రైతుల పరిస్థితి చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని

5 లో



## కేశవరావుకు మతిభ్రమించింది

### మాజీ ఎమ్మెల్యే రసమయి విమర్శలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఎంపీ కేశవరావు కు మతి భ్రమించినట్లుందని మాజీ ఎమ్మెల్యే

5 లో

## అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- కాంగ్రెస్‌తో పాటే వచ్చిన కరువు
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల విమర్శలు

**జోగులాంబ గద్వాల,నేటిధాత్రి:**
అబద్ధపు మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే

5 లో



# ద్రోహం చేసిన వాళ్లను మళ్లీ చేర్చుకునే ప్రసక్తేలేదు

- హనుమాన్ చాలీసాను 2 నిమిషాల్లో చదివేస్తాను.. బీజేపీకి హరీశ్‌రావు చురకలు
- కడియం శ్రీహరి పోయాక పార్టీలో జోష్ కనిపిస్తోంది.
- పదవులను, కూతురికి టికెట్‌ను తీసుకుని పార్టీకి ద్రోహం చేసిన శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలి
- కడియంకు నైతిక విలువలు ఉంటే బీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- కష్టపడే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుంది.
- వరంగల్ తొలి నుంచి ఉద్యమాల గడ్డ. బీఆర్ఎస్‌కు అండగా ఉంది.



- వరంగల్ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేసింది.
- ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి.
- ఢిల్లీలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు. దానికి ఓటు వేయడం వృథం.

**వరంగల్ జిల్లా ,నేటిధాత్రి:**
రాష్ట్రంలోని బీజేపీ నేతలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు చురకలంటించారు. వీళ్లే భక్తులు అన్నట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మనం కూడా

6 లో

కడియం శ్రీహరికి టికెట్ ఇప్పించిందే నేనే.

## ఓడగొట్టేది కూడా నేనే



**హైదరాబాద్,నేటిధాత్రి:**
బీఆర్ఎస్‌ను వీడిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్ అయ్యారు. కడియం శ్రీహరికి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించింది తనేనని, మంత్రి పదవి వచ్చేలా చేసింది కూడా నేనేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో శ్రీహరికి ఏం తక్కువ చేయలేదు. డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశాలు ఇచ్చింది పార్టీ.

ఆయన పదవులు రావడం కోసం ఎంతో కృషి చేశానని చెప్పారు. ఎన్నో అవకాశాలు కల్పించిన తల్లి లాంటి పార్టీకి బిడ్డ కోసం తీవ్ర ద్రోహం చేశారని మండిపడ్డారు. కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండాల్సింది పోయి స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లో చేరడం ఆయన వక్రబుద్ధికి నిదర్శనమన్నారు. ప్రతి ఎన్నికల్లో కడియం గెలుపునకు కృషి చేశానని, వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరి ఓటమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు. ఇలాంటి అవకాశ వాదులకు ప్రజలు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## నేను పక్కా లోకల్ మనిషిని

- ఇక్కడే పుట్టాను..ఇక్కడే పెరిగాను
- నటుడు బాబూమోహన్ వెల్లడి



**వరంగల్,నేటిధాత్రి:**
తాను పుట్టింది వరంగల్‌లోనేనని ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడు బాబు మోహన్ వెల్లడించారు. ఈ నగరంతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ నగరానికి ఎప్పుడు వచ్చినా తన అడ్డా

6 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
2-04-2024 మంగళవారం

# వ్యక్తిపై కత్తితో దాడి



**గణపురం నేటిధాత్రి:** గణపురం మండలం బంగ్లా పల్లి గ్రామంలో ఆదివారం రోజున నగవత్ రాజు కిరాణం షాపు నడుపుతుండగా గుగులోతు దేవేందర్ అనే వ్యక్తి కిరాణం సామాను అంబర్ ప్యాకెట్ ఇవ్వమని అడగగా అంబర్ ప్యాకెట్ అయిపోయినాయి అని చెప్పడంతో గుగులోతు దేవేంద్ర అనే వ్యక్తికిరాణం షాపు యజమాని పై రాత్రి 10:30 సమయంలోకోపానికి గురైన గుగులోతు దేవేందర్ నాగరాజు పైన కత్తితో దాడి చేయడం జరిగింది ఈ దాడిలో రాజుకు గొంతు పై గాయంతో రక్తం కారడంతో కుటుంబ సభ్యులు మేల్కొని అరవడంతో దేవేందర్ అక్కడి నుంచి పారిపోయాడు. నాగరాజు తల్లి నాగవత్ సరోజనఫిర్యాదు మేరకు గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి నిందితుడిని అదుపులోకి తీసుకొని సెక్షన్ 307ప్రకారం అటెం టు మర్డర్ కింద రిమాండ్ కు పంపడం జరిగింది.





# ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి కళ్యాణ మహాత్సవం

- కులదైవం రేణుక ఎల్లమ్మ, ఆరాధ్య దేవతలకు నైవేద్యంతో బోనాల సమర్పణ.
- పూనకాలతో శివాలెత్తిన శివసత్తులు.
- అబ్బురపరిచిన కళాకారుల విన్యాసాలు.
- గౌడ బాంధవుల శివనామ స్మరణతో మారుమోగిన నల్లబెల్లి.

**నల్లబెల్లి, నేటిధాత్రి:** గౌడ కులస్తుల ఆరాధ్య దేవతలైన శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి, రేణుక ఎల్లమ్మ తల్లి, జమదగ్ని బోనాల పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో గౌడ సంఘ ఆధ్వర్యంలో బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు, బంధువులందరితో కలిసి సాయంత్రం వేళ దూపదీప నైవేద్యంతో కూడిన బోనాలను మహిళలందరూ నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుళ్ళ,డీజే సౌండ్స్ ల మధ్య బోనాల జాతర సాగగా మండల కేంద్ర ప్రజలు కన్నుల పండుగగా తిలకించి మంత్రముగ్దులైనారు. అదేవిధంగా శివసత్తులు పూనకాలతో ఊగిపోతూ నృత్య ప్రదర్శన చేసి భక్తులను అలరించారు.గౌడ జెష్టి కళాకారులు వివిధ వేషధారణలతో విన్యాసాలు చేస్తూ భక్తులను అబ్బురపరుస్తూ ముందుకు సాగారు. గౌడ కులస్తులు కేరింతలతో ఆనందోత్సవాల మధ్య బోనాల జాతర పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

### కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి కళ్యాణం.

గౌడ కుల బాంధవుల ఆరాధ్య దేవతలైన శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా భక్తుల మధ్య పూజారులు ఘనంగా జరిపించారు. మొదటగా గౌడ కుల సభ్యుల భార్యాభర్తల ఇద్దరు జంటగా కూర్చొని పసుపుతో కూడిన గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులందరూ శివనామ స్మరణ చేస్తూ భజనలు చేయగా పూజారులు శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. అనంతరం పూజలో కూర్చున్న దంపతులు ఒకరి మెడలో ఒకరు పూల దండలు మార్చుకొని కళ్యాణ తంతును ముగించారు.

### పెద్ద పట్నంపై ఎల్లమ్మ తల్లికి బోనాల సమర్పణ..

గౌడ మహిళలు తలస్నానం చేసి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బెల్లం చక్కెర పసుపుతో కూడిన నైవేద్యాన్ని మట్టి కుండలో తయారీ చేసి దేవాలయం వద్ద శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణం ముందు పూజారులచే పెద్ద పట్నం వేయగా దానిపై భక్తులందరూ తీసుకువచ్చిన నైవేద్య బోనాన్ని సమర్పించి ఆ తల్లి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమంలో పూజారులు రాజన్న, నరేష్, గౌడ సంఘ కుల పెద్దలు గాదగాని రమేష్ గౌడ్, సట్ల శ్రీనివాస్ గౌడ్ , రమేష్ గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్,పెరుమండ్ల రాజ్ కుమార్ గౌడ్, మేడిపల్లి ఐలయ్య గౌడ్, బూర రామన్న గౌడ్, కోయల వీరన్న గౌడ్, అశోక్ గౌడ్, చుక్క సాంబయ్య గౌడ్, తడుక అశోక్ గౌడ్, పెరుమాండ్ల కోటి గౌడ్, మేడిపల్లి రాజు గౌడ్, లక్ష్మణ్ గౌడ్, సుదగాని ప్రదీప్ గౌడ్, ప్రమోద్ గౌడ్, కామగాని గంగాధర్ గౌడ్, ముత్యాల రవికుమార్ గౌడ్, సుభాష్ గౌడ్, కుమారస్వామి గౌడ్, కుమార్ గౌడ్, సుద్దాల ఆనందం గౌడ్, రాము గౌడ్, తడుక భీమ్ గౌడ్, వినయ్ గౌడ్,అనిల్ గౌడ్, సునీల్ గౌడ్, తిప్పని శ్రీనివాస్ గౌడ్, పులి చక్రపాణి గౌడ్, సురేందర్ గౌడ్, కోటగిరి మల్లయ్య గౌడ్, లక్ష్మణస్వామి గౌడ్, నారాయణ గౌడ్, దిండు దేవేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ , నాగపురి రమేష్ గౌడ్ , సాగర్ గౌడ్ , మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాలిపేరు కాలువ పూడికతీత పనులు చేపట్టాలి

- బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్

**భద్రాచలం నేటిధాత్రి:** చర్ల దుమ్ముగూడెం మండలాల రైతులకు ప్రధాన ఆయకట్టుగా సాగునీరు అందించే తాలిపేరు ఎడమ కాలువ పూడికతీత పనులు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ డిమాండ్ చేశారు తాలి పేరు ఎడమ కాలువ పూడికతీత ఆగిపోవడం వలన వేలాది ఎకరాలకు సాగునీరు అందటం కష్టంగా మారిందని ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ కాలవ మరమ్మత్తులు పూడిక తీయకపోవడం ద్వారా నీరు వదలక పోవడం ద్వారా ఆయకట్ట రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని



తక్షణమే ఇరిగేషన్ అధికారులు జోక్యం చేసుకొని రైతాంగానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చర్ల మండల నాయకులు తెల్లం లక్ష్మీనారాయణ. ఐనవోలు పవన్ కుమార్. కారం కృష్ణమూర్తి. ఆకోజు సునీల్ కుమార్. సూరిబాబు జగపతి. తదితరులు పాల్గొన్నారు


# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జిఎస్సార్



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని కోసూరు పల్లి గ్రామానికి చెందిన గుమ్మడి శంకర్-సరళ దంపతుల కుమారుడి అన్నప్రాసన్న కార్యక్రమంలో సోమవారం రోజున పాల్గొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని చిన్నారిని ఆశీర్వదించినఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనంతరం చిట్యాల మండలం కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ తండ్రి సారయ్య మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అదేవిధంగా చిట్యాల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బొనగాని వరలక్ష్మి, గోపగాని సురేందర్, అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను పరామర్శించడం జరిగింది ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కౌన్సిలర్లు, చిట్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, సీనియర్ నాయకులు కామెడీ రత్నాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం కొమరయ్య చిలుకల రాయ కొమ్రు గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో సీటు సాధించిన పొన్నం విఘ్నేశ్వర్ గౌడ్!!

**ఎండపల్లి, నేటిధాత్రి:** ఎండపల్లి మండలం గుల్లకోట కు చెందిన పొన్నం విఘ్నేశ్వర్ గౌడ్ జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికయ్యాడు. ఎండపల్లి మండలం గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విఘ్నేశ్వర్ గౌడ్ చదువుల్లో మొదటి నుండి తన ప్రావీణ్యాన్ని చాటేవాడు, వేల మంది విద్యార్థులు పోటీపడే, జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో విజయం సాధించడం,తద్వారా ప్రతిష్టాత్మకమైన ఈ విద్యాలయంలో ప్రవేశానికి అర్హత సాధించాడు. పొన్నం విఘ్నేశ్వర్ గౌడ్ విజయానికి తోడ్పడిన గుల్లకోట ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు చందూరీ రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం రమాదేవి కృష్ణారెడ్డి శ్రీనివాస్ నరేష్ శ్రీలత శిరీష లకు విద్యార్థి తల్లి తండ్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# హనుమాన్ దేవాలయ భూమి పూజలో పాల్గొన్న రామ్మోహన్

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం పాపాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబోయే హనుమాన్ దేవాలయానికి భూమి పూజ కార్యక్రమంలో పలువురితో కలిసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నబోల్లి రామ్మోహన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మించబోయే హనుమాన్ దేవాలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని గ్రామస్తులు అందరి సహకారంతో ఇట్టి దేవాలయ నిర్మాణాన్న త్వరగా పూర్తిచే



యాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పలువురు నాయకులతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సోషల్ మీడియా కార్యక్రమంలో పాల్గొన్న గడ్డం మధుకర్

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం టెక్స్టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు హైదరాబాదులో రాష్ట్ర సోషల్ మీడియా కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి కోఆర్డినేటర్ గుగ్గిళ్ళ అభినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# యాదవ మహాసభ యూత్ రాష్ట్ర కార్యదర్శిగా ఎలుక రాజు యాదవ్!!

- యాదవ యువతను అన్ని రంగాల్లో చైతన్య వంతులను చేయడమే లక్ష్యం ఎలుక రాజు యాదవ్

**ఎండపల్లి నేటిధాత్రి:** అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన ఎలుక రాజు యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఐలబోయిన రమేష్ యాదవ్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎలుక రాజు యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబురావు యాదవ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్, నాయకులు జెకె శేఖర్ యాదవ్, మారం తిరుపతి యాదవ్, బొబ్బిలి వెంకట స్వామి యాదవ్, బిసవేణి ముఖేష్ యాదవ్, ఎలుక భగవాన్ యాదవ్, జంగ మహేందర్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, యాదవ సామాజిక వర్గంలో యువతను రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతులను చేస్తూ యాదవ జాతి



అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాగా ఎలుక రాజు యాదవ్ నియామకం పట్ల మాచర్ల రాజేందర్ యాదవ్, కూస లక్ష్మణ్ యాదవ్, జక్కుల రవికుమార్ యాదవ్, మేకల సంతోష్ యాదవ్, రాపాక మహేందర్ యాదవ్,ఆవుల శ్రీనివాస్ యాదవ్, చిత్తారి గంగాధర్ యాదవ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన బొగ్గు గనులు వస్తేనే సింగరేణికి భవిష్యత్తు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** సింగరేణిలో మునుపేన్నడు లేని విధంగా రాజకీయ జోక్యం అవినీతి తారాస్థాయికి చేరుకుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ లోని ఇల్లందు క్లబ్ హౌస్ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లో ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి లు మాట్లాడుతూ సింగరేణిలో అవినీతి రహిత పాలన కోరుకొని ఏఐటీయూసీని కార్మికులు గుర్తింపు సంఘం గా గెలిపించాలని తెలిపారు.. గత పాలకుల రాజకీయ జోక్యంతో కార్మిక సంఘాలే యాజమాన్యానికి బ్రోకర్లుగా ఏర్పాటు చేసి మెడికల్ దందా నిర్వహించారని విమర్శించారు. సింగరేణి లో నూతన గనులు వస్తేనే భవిష్యత్తు మనుగడ ఉంటుందని కొత్త బావుల ఏర్పాటు కోసం ఏఐటీయూసీ అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. అట్లాగే సింగరేణిలో సింగరేణి తాడిచెర్ల ఓ సీ2 ఇల్లందు కోయగూడెం ఓసి త్రీ, సత్తుపల్లి శ్రావణిపల్లి కేకే 6 ఇంక్లైన్ బావులను సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు తీయాలని గుర్తింపు సంఘంగా యాజమాన్యాన్ని కోరడం జరిగిందని త్వరలోనే ఈ నూతన బావులు ఏర్పాటు అవుతాయని దీంతో మరో 50 ఏళ్లు సింగరేణి డోకా ఉండదని అన్నారు. సింగరేణిలో క్లరికల్ ఉద్యోగాలు ఇంటర్నల్ సింగరేణిలో పనిచేసే విద్యావంతులకే ఇవ్వాలని దానికోసం 360 పోస్టులు 15 రోజులలో నోటిఫికేషన్ రాబోతుందని తెలిపారు. గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ గెలిచి సుమారు మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం రాజకీయాలు చేస్తూ కోడ్ ఆఫ్ కండక్ట్ పేరుతో గుర్తింపు సంఘం పత్రం కూడా ఇవ్వడం లేదని అన్నారు. దీంతో స్ట్రక్చర్ మీటింగ్ లు జరగక కార్మిక సమస్యలు పరిష్కారానికి నోస్కోలేదు తెలిపారు. సింగరేణి పాఠశాలలో సిబిఎస్ సిలబస్ అమలు చేసే విధంగా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. సింగరేణిలో జరిగే మెడికల్ అవినీతిని అరికట్టేందుకు, దరఖాస్తు చేసుకున్న అర్హత కలిగిన ప్రతి కార్మికుని కొడుకులకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని ఆ దిశగా యాజమాన్య దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిరియాల రంగయ్య, బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, మాతంగి రామచందర్ గురుజేపల్లి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీగా నీలం మధు గెలుపు ఖాయం

- బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్లు దక్కవు
- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్, మహమ్మద్అప్సర్, దామోదర్ రెడ్డి



**కొల్చారం( మెదక్) నేటిధాత్రి:** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయం అని జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు.సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు యువకుడు పేద ప్రజల బాగోగులు తెలిసిన మానవత్వం పరిమళించే మనసున్న మంచి మనిషి కాబట్టి అభివృద్ధి తోపాటు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం ప్రజలు కల్పిస్తారని ఉద్ఘాటించారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో అపారమైన జ్ఞానం ఉన్న నీలం మధు ఒక యువ నేత అని కొనియాడారు. నీలం మధు ఒక సర్పంచ్ గా తన విధానాలు, వ్యూహాలతో ఎన్నో అద్భుతాలు చేసి అభివృద్ధి చేశారన్నారు. అంతేకాదు మానవ జీవితానికి సంబంధించి అనేక విషయాలను తన అనుభవాలతో ప్రజల మనస్సు దోచుకున్నాడని వివరించారు. తన నియమాలను, పద్ధతులను ఇప్పటికీ విధిగా పాటించి అన్ని రంగాల్లో నీలం మధు విజయం సాధించారన్నారు. ఎందుకంటే రాజ్యాన్ని పాలించే నాయకుడు సరైన మార్గంలో నడిస్తేనే తమ రాజ్యం కూడా మంచిగా ఉంటుందని వివరించాడు. నీలం మధు పాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని పేర్కొన్నారు. అయితే ప్రతి ఒక్కరి జీవితంలో ప్రత్యర్థులు ఉండటం సహజం. వారికి భయపడకుండా నీలం మధు ధైర్యంగా ఎదుర్కొని నిలబడి మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తారనీ స్పష్టం చేశారు. రాజకీయాల్లో నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగి నాయకత్వం వహించే ఉత్తమ లక్షణాలు ఉన్న నీలం మధు అనేక విషయాల్లో అపార అనుభవం గడించిన నీలం మధు పక్కా విజయకేతనం ఎగరేస్తాడని వివరించాడు. అంతేకాదు నీలం మధు పాలనలో కుల మతాలకు అతీతంగా వర్గ వెభాధాలకు తావు లేకుండా కచ్చితంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాడని వివరించాడు. నీలం మధు నిజమైన రాజకీయ నాయకుడు రాజనీతి శాస్త్రంపై పూర్తి అవగాహన కలిగి ఉన్న మధన్న గెలుపే లక్ష్యంగా అందరం కలిసి కట్టుగా పనిచేసి భారీ మెజార్టీ తో గెలిపించుకుంటామని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ తెలిపారు. నీలం మధు ను గెలిపిస్తే ఎల్లప్పుడూ న్యాయబద్ధంగా ఉండి ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తూ. నీతి, వివేకం, విజ్ఞానంతో, సమాజ పురోగతికి పాటుపడి నిజమైన రాజకీయ నాయకుడు గా మంచి పేరు తెచ్చుకుంటారు అని బుడ్డ భాగ్యరాజ్ వివరించారు. నీలం మధు ఏదైనా నిర్ణయం తీసుకుంటే అందరి అభిప్రాయాలను తెల్సుకుని అందరికీ నచ్చే విధంగా అందరూ మెచ్చే విధంగా నిర్ణయాలను తీసుకోనీ ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ్తాడని బుడ్డ భాగ్యరాజ్ తెలిపారు. నీలం మధు ప్రజాసేవపై నిరంతరం ఆసక్తి చూపి, సామాజిక సేవే భగవంతుని సేవ అనే భావనతో ప్రతి నిత్యం ప్రజల కోసం పని చేసే నాయకుడని వివరించాడు. ప్రజలే ఆయన బలగం, ప్రజలే ఆయన బలం అని నిరూపించుకోవడానికి ఇది చక్కటి అవకాశం అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో లంబవెంకటేష్ యాదవ్, దొంతి యాదగిరి,ఆకుల కుమార్,పన్నీర్ రాము,మంజు నాగరాజుగౌడ్, గడ్డంప్రశాంత్ కుమార్,మహేష్ యాదవ్ తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# 370 మంది కార్మికులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపలి కాంగ్రెస్ పారీ కార్యాలయం లో సింగరేణి వేబ్రిడ్జి కోల్ లారీ లోడింగ్ అన్లోడింగ్ . లెవెలింగ్ తార్పాలింగ్ వర్కర్ యూనియన్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బౌత్ విజయ్ కుమార్ 370 మంది కార్మికులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాను సింగరేణి జిఎంతో మాట్లాడి కార్మికులకు హెల్త్ కార్డులు మంజూరయ్య విధంగా సహాయ సహకారాలు అందిస్తాను కార్మికులందరికీ పిఎఫ్ సౌకర్యం అందేలా కృషి



చేస్తాను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి భూపాలపల్లి నియోజకవర్గం నుండి లక్ష మెజార్టీ రావాలని అందరిని కోరుతున్నాను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తుంది ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు బౌత్ విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రాజబాబు. ఉపాధ్యక్షులు బిక్షపతి క్యాషియర్ పోలవేణి రమేష్. సహకార దర్శి ఎండి సాహెబ్ ఆర్గనైజర్స్ రాజమౌళి సభ్యులు కూడా పాక కొమురయ్య బొల్లి మల్లయ్య తుమ్మడి శ్రీనివాస్ తిప్పని రవీందర్ అశోక్ పోనగంటి కొమురయ్య జాడి రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి కి ఘనంగా వీడ్కోలు.

**చేర్యాల, నేటిధాత్రి:** చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ మోగిళ్ల నరసింహారెడ్డి ఇటీవల పదవీ విరమణ పొందగా పదవీకాలం పూర్తయినందువల్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం పుష్పగుచ్చం అందజేసి, పూలదండ వేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీట సీల ఫోరం మండల అధ్యక్షులు గూడూరు బాలరాజు హాజరై గత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చారు. ఆయన సేవలను కొనియాడారు. వారు ఆయుర్ ఆరోగ్యంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, బోకోరి బాల్రెడ్డి, బట్టు మోహన్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
2-04-2024 మంగళవారం



## మల్లక్కపేట గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి గా పెద్ది ఆంజనేయులు

**పరకాల నేటిధాత్రి:**

పరకాల మండల పరిధిలోని మల్లక్క పేట గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి గా నియమించ బడిన విన్సెంట్ బాబు స్థానంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులును నియమించినందున సోమవారం రోజున ఆయన పదవీ బాధ్యతలు చేపట్టినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సాధ్యమైనంత వరకు కృషి చేస్తానని ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి



ఇమ్మడి భాస్కర్ పంచాయతీ కార్యదర్శి ఓరుగంటి శైలజ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యధేచ్ఛగా మట్టి తవ్వకాలు...
# తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత

♦ తరలిపోతున్న..... పట్టించుకోరా!
♦ రైతుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

**శాయంపేట, నేటిధాత్రి:**

శాయంపేట మండల కేంద్రంలోని పెద్దకోడపాక గ్రామంలో పరిమితికి మించి మట్టి తవ్వకాలను జరుపు తున్నారు. ఈ మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని డివైఎఫ్ఐ ఎబిఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుంది. అనంతరం మంద సురేష్, నాగుల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మైదాం కుంటలో ఇదివరకే ఒక కాంట్రాక్టర్ అధికంగా తవ్వకాలు జరిపారని మళ్ళీ అదే కుంటలో తవ్వకాలు జరుపుతున్నారని దానికి ఇరిగేషన్ అధికారులు పర్మిషన్ ఇచ్చారంటున్నారని. ఇలా కుంటల్లో తవ్వకాలు జరపడానికి కాంట్రాక్టర్ కి పర్మిషన్ ఇవ్వడం వెనుకాల అంతర్యామేమిటో తెలియట్లేదనిఅన్నారు. తవ్వాకాలకు పర్మిషన్ ఇచ్చిన 3 ఫీట్ ల వరకే ఇస్తారని కానీ 10 ఫీట్ ల మేరకు తవ్వుతున్నారని అన్నారు. అదే మైదాం కుంటా నుండి రైతులు రాకపోకలు సాగిస్తున్న దారి పక్కనే ఈ తవ్వకాలు జరపడం వల్ల పశువులు,రైతులు మృత్యు వాత పడే అవకాశం ఉందని అన్నారు. అలాగే రాత్రి వేళల్లో మొర%శీ%ని ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటు న్నారని అన్నారు ఇలాంటివి జరగకుండా డిప్యూటీ ఇంజినీర్ మైదాం కుంటను సందర్శించి ఎంత మేర మట్టి తవ్వకాలు జరుగుతున్నాయో చూడాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి త్వరగా తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు సురేష్ రమేష్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాలకు సహాయం అందించిన కానిస్టేబుల్



**వరంగల్ జిల్లా ప్రతినిధి, నేటిధాత్రి:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి నమి%శీ%ద్ల సాధన్ శాయంపేట స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. తను చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత ఆర్థిక సాయం అందించి అభివృద్ధి చేయాలని తపనతో పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడేలా సుమారు 10 వేల రూపాయల విలువ గల వంటసామాగ్రిని అందచేశారు. ఈ వంట సామాగ్రిని ఉపాధ్యాయులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత సంవత్సరం ఇదే పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని కూడా అందించామని తెలిపారు. విద్యార్థులు మంచి ఉతీర్ణత సాధించి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. అనంతరం కానిస్టేబుల్ సాధన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్మయి ఉపాధ్యాయ బృందంతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎలగొండ ప్రవీణ్,నమిండ్ల కిరణ్,సిలువేరు రవి,ల్యాదల్ల చిన్ని,ల్యాదల్ల సంపత్,సిలువేరు ప్రవీణ్,శివ,జాన్, సుమన్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్/ గీసుకొండ, నేటిధాత్రి:**

గీసుకొండ మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఎస్సెస్సీ 1991-92 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఇరుకుళ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సయ్యద్ అలీ అక్బర్,దశరథం, దేవేంద్రాచారి, రమణాచారి, మోహన్ రెడ్డి, జ్ఞానకుమారి,సత్యనారాయణ మరియు తాబేటి వెంకటేశ్వర్లు, హాజరు కాగా వారిని పూర్వ విద్యార్థులు ఎంతో ఆత్మీయంగా సన్మానించి సత్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో గీసుకొండ హైస్కూల్ ఎస్సెస్సీ1991-92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల భూమిక కీలకం

♦ అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి




**నర్సంపేట, నేటిధాత్రి:**

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల భూమిక కీలకమని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి అన్నారు. నర్సంపేట ఆర్డీఓ కృష్ణవేణితో కలసి నర్సంపేట బిట్స్ కళాశాలలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నర్సంపేట అసంబ్లీ సెగ్మెంట్ ప్రిసైడింగ్ (పి. ఓ),అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏ.పి.ఓ)అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకసభ ఎన్నికలల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని చెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల శిక్షణలో భాగంగా తొలివిడత ట్రైనింగ్ ను అందజేయడం జరుగుతుందని, బ్యాలెట్,కంట్రోలింగ్ యూనిట్, వి.వి.ప్యాట్ ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలని అన్నారు. బాధ్యతయుతంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని 2వ, 3వ దఫా లలో శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు. పి.ఓలకు సెక్టార్ ఆఫీసర్స్ పూర్తి సహకారం అందజేస్తారని పేర్కొన్నారు. ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఖచ్చితంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. శిక్షణలో భాగంగా తొలి రోజు పి.ఓలు, ఏ.పి.ఓలు శిక్షణ పొందినట్లు అధికారులు వెల్లడిస్తు మరో 2 రోజులు శిక్షణ కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## వాణి విద్యానికేతన్ స్కూల్ పర్మిషన్ రద్దు చేసి అర్ జె డి పై చర్యలు తీసుకోవాలి

♦ ఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున


**హన్మకొండ, నేటిధాత్రి:**



వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో డి ఆర్ ఓ కె.శ్రీనివాస్ కి అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగడ్డంనాగార్జున మాట్లాడుతూ వరంగల్ జిల్లా కరీమాబాద్ ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతం లోని వాణి విద్యానికేతన్ లో నాలుగో తరగతి చదువుతున్న కీర్తన అనే విద్యార్థిని ని మార్చి 16వ తేదీన పి ఇ టి నరేష్ విచక్షణ రహితంగా కొట్టడం జరిగింది. ఆ సందర్భంలో ఏఐఎఫ్డిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ విజయ్ కుమార్ గారికి వినతిపత్రం ఇవ్వగా వారు స్పందించి వెంటనే ఎంక్వయిరీ చేయగా వాణి విద్యానికేతన్ స్కూలుకు ఒక పర్మిషన్ మాత్రమే ఉంది కానీ ఒక పర్మిషన్ తో రెండు పాఠశాలలను నడిపిస్తున్నారని ఆ ఎంక్వైరీలో తేలింది. ఆ రిపోర్టును వరంగల్ డిఈఓ గారికి ఇవ్వడం జరిగింది. డి.ఈ.ఓ గారికి యం ఈ ఓ రిపోర్ట్ ప్రకారం స్కూల్ సీజ్ చేసే పర్మిషన్ రద్దు చేసే అధికారాలు ఉన్నప్పటికీ వారు 18-3-2024 రోజున ఆర్జెడి గారికి స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది ఎంఈఓ గారు ఇచ్చిన రిపోర్టు మరియు డీఈఓ గారు ఇచ్చిన లేఖ ప్రకారం తక్షణమే ఆ స్కూల్ పర్మిషన్ రద్దుచేసి సీజ్ చేసే అధికారం ఆర్జెడి గారికి ఉన్నది అయినా వారు అధికారం అడ్డుపెట్టుకొని వడప్సా సంఘానికి కొమ్ముకాస్తూ లోపాయి కార ఒప్పందాలు చేసుకొని స్కూల్ యాజమాన్యం యొక్క అభిప్రాయం తెలుసుకోవాలని 23-3-2024 రోజున డిఈవో గారికి లేఖ పంపడం సిగ్గుచేటు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎంఈఓ గారి ఇచ్చిన రిపోర్టు ఆధారంగా స్కూల్ పర్మిషన్ రద్దుచేసి సీజ్ చేయాలని అదేవిధంగా నిర్లక్ష్యం వహించినటువంటి ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి గారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా గత 8 సంవత్సరాల నుండి ప్రభుత్వాన్ని తల్లిదండ్రులను మోసం చేస్తూ పర్మిషన్ లేకుండా ఉన్నట్లుగా చెప్పి అక్రమంగా స్కూల్ నడిపిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర కమిటీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాల్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సాయికుమార్ కమిటీ సభ్యులు మాగాని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ రావు ను సన్మానించిన పట్టణ కాంగ్రెస్ కమిటీ

♦ పార్టీ విధేయతకు గుర్తింపు తప్పదు.



**నర్సంపేట, నేటిధాత్రి:**

కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు ను ఇటీవల వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా పిసిసి ద్వారా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తక్కలపల్లి రవీందర్ రావు గత 25 సంవత్సరాలు క్రితం దొంతి మాధవ రెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి రెండు పర్యాయాలు పిఎసిఎస్ చైర్మన్ గా, ఖానాపురం ఎంపీపీగా కొనసాగారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గం కన్వీనర్ గా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన పనితీరుకు పార్టీ విధేయతకు నర్సంపేట ఎమ్మెల్యే సూచనల మేరకు పిసిసి ద్వారా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించబడ్డారన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులను రవీందర్ రావు అధిరోహించి కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, దూడల సాంబయ్య మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మసూద్, నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ ఎండి బాబా ,మాజి వార్డ్ మెంబర్ గాజుల రమేష్, పట్టణ కార్యదర్శులు నాడెం నాగేశ్వర్, నాంపల్లి వెంకట్ గౌడ్ పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముత్తినేని వెంకన్న, లక్కాసు రమేష్, దండెం రతన్ కుమార్, బిట్ల మనోహర్, కొప్పు అశోక్, గోపు మహేందర్ రెడ్డి, ఎరుకల రమేష్, ఎండి అయూబ్ ఖాన్, కుమార్, దేశి సాయి పటేల్, కుసుమ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 2 న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 314 వ వర్ధంతి



**నర్సంపేట, నేటిధాత్రి:**

తొలి బహుజన వీరుడు శ్రీశ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314 వ వర్ధంతి ఈ నెల 2 న జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోకుదెబ్బ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని నియోజకవర్గ, మండల కేంద్రాలలో బహుజనులందరిని కలుపుకొని కార్యక్రమం నిర్వహించాలన్నారు. బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన విప్లవ వీరుడు పాపన్న అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న బీసీలను ఏకం చేసేది ఒక్క గౌడ్ లే అని, మనల్ని ఐకమత్యంగా ఉండ కుండా చేసేది అగ్రకులాలే అని గౌడ కులస్థులను రాజ్యాధికారం వైపు రాకుండా వారు అణచివేస్తారని ఆరోపించారు. గౌడ్ లు ఐకమత్యంగా ఉంటే అగ్రకుల వర్గాలు బయపడతాయన్నారని ఐకమత్యంగా ఉండి రాజ్యాధికారం కోసం బహుజనులందరిని ఏకం చేసిన రోజే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు మనమిచే నిజమైన నివాళి అని రమేష్ గౌడ్ తెలిపారు.

**నర్సంపేట లో పాపన్న గౌడ్ మహారాజ్ వర్ధంతి వేడుకలు..** నర్సంపేట పట్టణంలోని పాపన్న గౌడ్ సెంటర్ లోని పాపన్న విగ్రహం వద్ద నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు పాపన్న గౌడ్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌడ, గీత కార్మికులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్ట్ లు, మేదావులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి సంఘాలు, బహుజనులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని రమేష్ గౌడ్ తెలిపారు.

## బొచ్చు చందర్ పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల, నేటిధాత్రి:**



హన్మకొండ జిల్లా పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొచ్చు చందర్ గత కొద్ది రోజుల కిందట టూ వీలర్ బైక్ పై వెళుతున్న క్రమంలో ప్రమాదానికి గురికావడం జరిగింది. యాక్సిడెంట్లో కాలికి గాయాలవ్వడం వల్ల ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న క్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి బొచ్చు చందర్ ను పరామర్శించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల,నడికూడా మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి,బుర్ర దేవేందర్ గౌడ్,పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్,మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి,పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెల్లి సదన్ కుమార్,ఇనగాల రమేష్, ఉడుత సంపత్,కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్, పంచగిరి హరి ప్రసాద్, కొక్కిరాల తిరుపతిరావు, కొలుగూరి రాజేశ్వరరావు, బొచ్చు రవి బొచ్చు జితేందర్, మార్క రఘుపతి గౌడ్,బండి సదానందం,రెండో వార్డ్ కౌన్సిలర్ ఒంటేరు సారయ్య, మడికొండ సంపత్,బొచ్చు అనంత్,బొచ్చు శ్రీధర్,ఎకు రమేష్,ఎకు బొబ్బిలి,మచ్చ సుమన్,దిలీప్,మాచబోయిన రాజు,గొట్టె రమేష్,పసుల విజయ భద్రయ్య,లక్కం వసంత శంకర్,బొచ్చు జెమిని, పుట్టరాజు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నర్సంపేట, నేటిధాత్రి:**



నర్సంపేట పట్టణానికి చెందిన గొర్రె సూరయ్య అనారోగ్యంతో మరణించారు. అలాగే నర్సంపేట పట్టణంలోని వల్లబ్ నగర్ కు చెందిన మడికొండ ప్రభాకర్, ఇమ్మడి సామ్యూల్ అనే ఇద్దరు యువకులు మచ్చాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి వారి మృతదేహాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్,జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్, మాజీ వార్డు మెంబర్లు మెరుగు సాంబయ్య, గాజుల రమేష్, ముఖ్య నాయకులు బాణాల శ్రీనివాస్, లక్కార్స్ రమేష్, నాడెం నాగేశ్వర్, శ్రీరామోజు మురళి, ఎండి బాబా, బిట్ల మనోహర్, నాంపల్లి వెంకట్ గౌడ్, పెద్దపల్లి శ్రీనివాస్, ముల్కల మనీష్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఎస్.కె షఫిక్, నిమ్మలబోయిన శ్రీను, దేశి సాయి పటేల్, మేదం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఖరారు కానున్న 4 కాంగ్రెస్ ఎంపీ సీట్లు

➢ఢిల్లీ చేరుకున్న రేవంత్,భట్టి విక్రమార్క ➢ఖమ్మంపై పలువురి నేతల పట్టు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించాల్సిన నాలుగు ఎంపి స్థానాలు కాకరేపుతున్న వేళ సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు ఢిల్లీ చేరుకున్నారు. సీట్లపై కాంగ్రెస్ అధిష్టనం కసరత్తు చేయనుంది. ఇకపోతే ఖమ్మ సీటులో పోటీ ఎక్కువగా ఉంది. ఇక్కడ మాకు కావల్సిందంటే.. మాకు కావాల్సిందేనంటూ బడా నేతలు పట్టుబడుతున్నాయి. ఈ క్రమంలోనే సందట్లో సడేమియాలాగా కొత్త వ్యక్తులు రంగంలోకి దిగుతున్నారు. తెలంగాణలో మిగిలిన 4 స్థానాలపై కాంగ్రెస్ కసరత్తు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటి సాయంత్రం భేటీ కానుంది. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల్లో అభ్యర్థులను అధిష్టానం ఖరారు చేయనుంది. ఇప్పటికే మిగతా13 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ నాయకత్వం ఖరారు చేసింది. ఖమ్మం సీటు కోసం ముగ్గురు మంత్రుల కుటుంబాలు పోటీ పడుతున్నాయి. పోటీ పడుతున్న వారిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబం నుంచి తుమ్మల యుగంధర్ ఉన్నారు. ఈ ముగ్గురిని కాదని కాంగ్రెస్ నేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ కొత్తగా తెరపైకి వచ్చారు. మంత్రుల కుటుంబాలను కాదని వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ కు టికెట్ ఇచ్చే అవకాశం ఉంది. వరంగల్ స్థానం కోసం జరుగుతున్న సుదీర్ఘ కసరత్తు నిర్వహించనుంది. డి. సాంబయ్య, డా. పరమేశ్వర్, సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ సహా పలువురు నేతలు టికెట్ ఆశిస్తున్నారు. తాజాగా కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కడియం చేరిక నేపథ్యంలో వరంగల్ సీటుపై ఆసక్తి పెరిగింది. మాదిగ వర్గానికి ఈ సీటు ఇవ్వాలని మాదిగ జేఏసీ డిమాండ్ చేస్తోంది. కడియం కుటుంబాన్ని మాదిగ వర్గంగా పరిగణించకూడదని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నుంచి ప్రవీణ్ రెడ్డి, సంతోష్ కుమార్ టికెట్ ఆశిస్తున్నారు. తీన్మార్ మల్లన్న పేరు తాజాగా తెరపైకి వచ్చింది. హుస్నాబాద్ స్థానాన్ని అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొన్నం ప్రభాకర్ కోసం ప్రవీణ్ రెడ్డి వదులుకున్నారు. ముగ్గురిలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గ చూపుతోందన్నది ఆసక్తికరంగా మారింది. అసదుద్దీన్ ఓవైసీ పోటీ చేస్తున్న హైదరాబాద్ స్థానం కోసం టెన్నిస్ స్టార్ సానియా మిర్జాతో పాటు షానవాజ్ తుబసం పేర్లను పరిశీలిస్తున్నారు. పెండింగ్ లో ఉన్న ఈ నాలుగు స్థానాలతో పాటు సికింద్రాబాద్ అభ్యర్థి మార్పుపై చర్చించే అవకాశం ఉంది. దానం నాగేందర్ పేరును అధిష్టానం ఇప్పటికే ప్రకటించింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేయలేదు. ఆయనను మార్చే పక్షంలో పరిశీలనలో బొంతు రామ్మోహన్ సహా మరికొందరి పేర్లున్నాయి.

# కాంగ్రెస్ పాలనతో మోడీ పాలనను పోల్చుకోండి


➢దేశంల ఎంతగా పురోగమించిందో గమనించండి ➢మోడీ వచ్చాకనే ప్రపంచంలో గుర్తింపు వచ్చింది
➢దేశ అభివృద్ధి కోసం బిజెపికి ఓటేయాలి ➢ఓటర్లను కోరిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
గత కాంగ్రెస్ పాలనతో 10 ఏళ్ల మోడీ పాలనను పోల్చుకుని బిజెపికి ఓటేయాలని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఓటర్లను కోరారు. మోడీ వచ్చాక 500 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించారన్నారు. మహిళలకు 33 శాతం కోటా ఇచ్చారని, హైవేలు నిర్మించారని, వ్యవసాయ వృద్ధికి సాయమందించారని, అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారని అన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అనేక అంశాలపై మాట్లాడారు.
వారు పేదలకు బ్యాంకు ఖాతాలు ఎందుకు అని హేళన చేశారన్నారు. ప్రస్తుతం పేదలు దాదాపు రూ. 2 లక్షల కోట్లు పొదుపు చేశారు. గతంలో నిరర్థక ఆస్తులు చాలా ఉండేవి. బిజెపి ప్రభుత్వం వచ్చాక 55 కోట్ల కొత్త బ్యాంకు ఖాతాలు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ హయాంలో ద్రవ్యోల్బణం 12శాతానికి పైగా ఉండేదన్నారు.
బీఆర్ఎస్ పార్టీ అత్యంత వేగంగా పతనం అవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కేసీఆర్ హాకరించలేదన్నారు. ప్రారంభోత్సవానికి మాత్రమే కేసీఆర్ వచ్చారని తెలిపారు. ఆ తర్వాత ఎప్పుడూ కేసీఆర్ దానిని పట్టించుకోలేదని విమర్శించారు. తండ్రీ, కొడుకులతోనే తెలంగాణ నాశనమయిందని వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌ను చూసి జాలిపడాలన్నారు. ఓటమి తర్వాత కూడా ఆయన సీఎం అయినట్టు ఫీల్ అవుతున్నారని అన్నారు. పదేళ్లుగా దేశంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపైనే బీజేపీ ప్రచారం ఉంటుందని వెల్లడించారు. సీఎం కావాలనుకున్న కేటీఆర్ ఆశలయ అడియాశలు అయ్యాయన్నారు. అవినీతి ఆరోపణలు లేకుండా మోదీ పాలన సాగిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యిందన్నారు. ప్రజల బ్రతుకులు మారలేదన్నారు. తాత్కాలికంగా ఓట్లు పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేసిందని విమర్శించారు. ప్రపంచానికే సాయం చేసే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. సంక్షేమం కోసం 34 లక్షల రూపాయలు ఖర్చు చేసింది మోదీ ప్రభుత్వమని తెలిపారు. దేశంలో డిజిటల్ విప్లవం తీసుకుని వచ్చామమని.. జీఎస్టీ వ్యాపారస్తులకు వరంగా మారుతోందన్నారు. 1.66 లక్షల కోట్ల రూపాయలు ప్రతి ఏటా జీఎస్టీ ద్వారా దేశానికి ఆదాయం వస్తుందన్నారు. 26,500 కోట్ల డిజిటల్ ట్రాన్జక్షన్స్ దేశవ్యాప్తంగా జరిగాయన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చాయన్నారు. జనధన్ ఖాతాలతో 2 లక్షల కోట్ల రూపాయలు నేడు వారి సేవింగ్స్ అకౌంట్‌లలో జమ చేసుకున్నారన్నారు. పన్ను రాయితీ 7 లక్షల రూపాయలకు పెంచింది మోదీ ప్రభుత్వమని చెప్పారు. హైదరాబాద్ మెట్రోకు 12 వేల కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంతో ప్రమాదాలు తగ్గిపోయాయన్నారు. 20 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్‌లకు విద్యుదీకరణ పూర్తి అయ్యిందన్నారు. రోడ్ నెట్వర్క్‌లో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నామన్నారు. 101 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందజేశామని.. 411 కంపెనీలు దేశంలో సెల్‌ఫోన్ ఉత్పత్తి చేస్తున్నాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది

➢సాగునీరు అందక కన్నీళ్లు పెడుతున్నారు
➢రైతులను పరామర్శించని మంత్రులు
➢మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో రైతుల పరిస్థితి చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సాగునీరు ఇవ్వకుండా ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు పంటలు తగులబెట్టుకుంటుంటే బాధ కలుగుతుందన్నారు. రైతులకు వ్యతిరేకంగా మంత్రి తుమ్మల మాట్లాడటం బాధకలిగిందని వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కష్టపడి సాగుచేసిన రైతు తన పొలాన్ని తగులబెట్టుకునే దుస్థితి దాపురించిందన్నారు. కాంగ్రెస్ మంత్రులు, నేతలు రైతుల దగ్గరికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. రైతుల దగ్గరికి వెళ్లే ధైర్యం కాంగ్రెస్ మంత్రులు, నేతలకు లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అదనంగా ఏదో వస్తుందని ఆశపడ్డామని రైతులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. హోల్‌సేల్‌గా కాంగ్రెస్ మోసం చేస్తుందనుకోలేదని బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఆత్మవంచన చేసుకొని ఎందుకు మాట్లాడు తున్నారని ప్రశ్నించారు. మంత్రిని చూస్తే జాలేస్తున్నదని, ఎవరిని మెప్పించడానికి పాట్లుపడు తున్నారని అడిగారు. ఉద్యమం సమయంలో చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి సీఎంలుగా ఉన్నపుడు వాళ్ల దృష్టిలో పడటానికి కేసీఆర్‌ను ఇంతకంటే ఎక్కువగా తిట్టారని విమర్శించారు. తర్వాత కేసీఆర్ దగ్గరికి వచ్చి మంత్రివర్గంలో పనిచేసి ఇప్పుడు మళ్లీ పక్క పార్టీలోకి పోయి తిడుతున్నారని చెప్పారు. ఇలాంటివి ఎన్నో చూశాం, ఎంతో మందిని చూశాం.. అమావాస్య తర్వాత పౌర్ణమి వస్తుంది. అన్ని అమావాస్యలు మావి కావు, అన్ని పౌర్ణమిలు మీవి కావన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు చేసినవన్నీ తుమ్మలకు తెలుసన్నారు. చేతనైతే రైతు భరోసా రూ.15 వేలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. తాము చేసినదానికంటే రైతులకు ఎక్కువ మేలు చేయాలని సూచించారు. కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద చల్లే దుర్బుద్ధే కనిపించిందని విమర్శించారు. రైతులకు నీళ్లు ఇవ్వాలన్న సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ఉత్తర తెలంగాణలో సగటుకంటే ఎక్కువ వర్షపాతం నమోదయిందని, దక్షిణ తెలంగాణలో వర్షపాతం కొంచెం తక్కువ ఉందని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనంత వరదగ గోదావరిలో గత వర్షాకాలంలో వచ్చిందన్నారు. అత్యధిక వరద వల్లనే మేడిగడ్డ బరాజ్‌లో రెండుమూడు పిల్లర్లకు నష్టం కలిగిందని చెప్పారు. ఇప్పుడు ఎత్తిపోస్తున్న నీళ్లే రెండు నెలల కింద ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువని ఆరోపించారు. కాంగ్రెస్‌కు పాలన చేతగాక మందిమీద నిందలు వేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారంలో ఉన్నవాళ్లు మాటలతో ఎక్కువ రోజులు దృష్టి మరల్చలేరన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కరువుకు కేరాఫ్‌గా కాంగ్రెస్ పాలన ఉండేదని,
నిబద్ధత ఉంటే రైతు దశ మార్చువచ్చని కేసీఆర్ నిరూపించారని తెలిపారు. వ్యవసాయం చేయొచ్చని రైతులకు కేసీఆర్ భరోసా కల్పించారని చెప్పారు.

# కాళేశ్వరం కట్టిన ఎల్ అండ్ టి ని అడగండి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాళేశ్వరం ప్రాజెక్టును కట్టింది ఎల్అండ్ టీ నిర్మాణ సంస్థ అని, నిర్మాణ లోపాలుంటే వెళ్లి ఆ సంస్థను అడగాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎన్ని ప్రాజెక్టులను కట్టిన ఘనత ఆ సంస్థకు ఉందన్నారు. నిర్మాణ లోపాలు ఉంటే దానిని అడిగి తెలుసుకోవాలన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎల్అండ్ టీ సంస్థ దేశంలోని అనేక ప్రాజెక్టులు నిర్మించిందని అన్నారు. లోపాలుంటే ఆ సంస్థను ప్రశ్నించాలని అధికార పక్షానికి సూచించారు. కాంట్రాక్టర్లు, అధికారుల వల్ల ప్రాజెక్టులో లోపం జరిగి ఉండవచ్చన్నారు. నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పర్యటించిన ఏకైక ప్రాజెక్టు కాళేశ్వరమని అన్నారు. ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ బాగుందన్నట్టు కాంగ్రెస్ నేతల స్టేట్ మెంట్లు ఉంటున్నాయని చెప్పారు. ప్రతి పక్షనేత హోదాలో కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తారని, ఆయన పర్యటనలు తప్పుపట్టడం కరెక్ట్ కాదని చెప్పారు. కాంగ్రెస్ ఎన్నిరోజులు ఉంటుందో బీఆర్ఎస్ కూడా అన్ని రోజుల ఉంటుందన్నారు.

# రేవంత్ జర జాగ్రత్త...
# కాంగ్రెస్‌లోనే ఏక్‌నాథ్ షిండేలు

-లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు..? -మీకు ప్రమాదమంతా నల్లగొండ, ఖమ్మం బాంబులతోనే ఉంది..
-ఒక్క ఓటు కాంగ్రెస్‌కు వేసినా అది బీజేపీకి పోతుంది..
-కేసీఆర్ పర్యటన భయంతో.. నీళ్లను ఎత్తిపోస్తున్నారు..
-రైతాంగానికి ధైర్యం చెప్పే బాధ్యత ప్రభుత్వానికి లేదా..?
-కరెంట్‌పై ఉత్తమ్ అవాస్తవాలు..
-రాష్ట్ర మంత్రులకు దమ్ముంటే.. కరెంట్ కోతల్లేవని రైతుల ముందు చెప్పాలి.. కేటీఆర్ సవాల్



**నల్లగొండ,నేటిధాత్రి:**
కాంగ్రెస్ పార్టీలోనే ఏక్‌నాథ్ షిండేలు ఉన్నారని.. నీ పక్కనే ఉన్న ఖమ్మం, నల్లగొండ బాంబులతోనే నీకు ప్రమాదం పొంచి ఉందని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీతో రేవంత్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని, ఈ ఐదేండ్లు ఆయనే పాలించి, హామీలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేసిన నల్లగొండ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నప్పటికీ రుణమాఫీ చేయలేదు. రైతుబంధు ఇవ్వలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో రైతులు కుతకుత ఉడుకుతున్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టండి అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటడు. చెప్పుతో కొట్టమన్న ఆయన అహకంరానికి ఓటు అనే ఆయుధంతో వేటు వేయండి. రైతుబంధు దుబారా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటుండు. నల్లగొండ జిల్లా రైతన్నలకు విజ్ఞప్తి. అహంకారంగా మాట్లాడే ఈ జిల్లా నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

### లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు..?

రూ. 2 లక్షల రుణమాఫీ కావాలంటే, రూ. 15 వేల రైతుబంధు ఇవ్వాలంటే, వరి ధాన్యానికి బోనస్ రూ. 500 ఇవ్వాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలి. కాంగ్రెస్‌కు ఓటేస్తే.. తాము ఏవీ అమలు చేయకున్నా.. మళ్లీ మాకే ఓటేశారని తప్పించుకు తిరుగుతారు. సీఎం రేవంత్ జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా అంటుండు. తనకు తెలిసి జేబు దొంగలు తిరుగుతారు ముఖ్యమంత్రులు తిరుగరు అని కేటీఆర్ తెలిపారు. పేగులు కట్ చేసి మెడలో వేసుకుంటా అంటుండు. అది ముఖ్యమంత్రి చేసే పనా.. అది బోటి కొట్టేడు చేసే పని. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయకున్నా.. ఇక్కడ ఖాళీ బిందెలు ఉన్నాయి. అయినా లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

### మీకు ప్రమాదమంతా నల్లగొండ, ఖమ్మం బాంబులతోనే ఉంది..

నీ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఆలోచన మాకు లేదు.. డేంజర్ బీఆర్ఎస్ నాయకులతో లేదు. మీకు ప్రమాదమంతా నల్లగొండ, ఖమ్మం బాంబులతోనే ఉంది. ఏక్‌నాథ్ షిండేలు మీ పార్టీలో ఉన్నారని బీజేపోళ్లు చెబుతున్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెళ్లి నితిన్ గడ్కరీ వద్ద నేనొస్తా నేనొస్తా అని అంటున్నారట. నీ పక్కన ఉన్నారు డేంజర్ గాళ్లు. రేవంత్ రెడ్డి మీరు ఐదేండ్లు సీఎంగా ఉండాలి. కానీ 420 హామీలు అమలు చేయాలి. అవి అమలు చేయకపోతే వదలిపెట్టం. రుణమాఫీ చేయ్. 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇస్తానని చెప్పావు. రైతుబంధు రూ. 15 వేలు ఇస్తా అన్నావు.. దాని కోసం రైతలు ఎదురుచూస్తున్నారు. ఆటో డ్రైవర్లు రోడ్ల మీద పడి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 10 వేలు ఇచ్చి ఆదుకోవాలి. దమ్ముంటే ఈ పనులు చేసి చూపించు అని కేటీఆర్ సవాల్ చేశారు.

### ఒక్క ఓటు కాంగ్రెస్‌కు వేసినా అది బీజేపీకి పోతుంది..

పొంకనాల పోతిరెడ్డి మాటలు విని ప్రజలు మోసపోయారు. నిజం నిలకడ మీదనే తెలుస్తుంది. ఇదే తెలంగాణ ప్రజలు ప్రేమతో, దయతో పదేండ్లు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగాన్ని తలపించింది. ఇక బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే.. బీజేపీకి బీ టీమ్ బీఆర్ఎస్ అని రాహుల్ గాంధీ నుంచి రేవంత్ దాకా మాట్లాడారు. ఇవాళ రాహుల్ మాట్లాడుతూ.. మోదీ దొంగ అంటడు. రేవంత రెడ్డేమో మోదీ మా పెద్దన్న అని అంటుండు. అదానీ ఫ్రాడ్ అని రాహుల్ అంటుంటే.. అదానీ మా ఫ్రెండ్ అని రేవంత్ అంటుండు. లిక్కర్ స్కాం లేదు.. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం అన్యాయం అని రాహుల్ అంటుండు. లిక్కర్ స్కాం నిజమే. కవిత అరెస్టు కరెక్ట్ అని రేవంత్ అంటుండు. గుజరాత్ ఓ ఫేక్ మోడల్ అని రాహుల్ అంటడు.. తెలంగాణను గుజరాత్ మోడల్‌లా చేస్తా అని రేవంత్ అంటున్నాడు. రేవంత్ రాహుల్ కోసమా, మోదీ కోసమా పని చేసేది. ఒక్క ఓటు కాంగ్రెస్‌కు వేసినా అది బీజేపీకి పోతుంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఇదే రేవంత్.. షెల్టర్, భవిష్యత్, కేసుల నుంచి బయటపడటం కోసం బీజేపీలో చేరుతారు. ఈ మాట పదిసార్లు అన్నాను. కానీ ఈ విషయంలో మాత్రం రేవంత్ స్పందించడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.
రాష్ట్ర మంత్రులకు దమ్ము, ధైర్యం ఉంటే కరెంట్ కోతల్లేవని, సాగునీటి కొరత లేదని రైతుల ముందుకు వచ్చి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. నల్లగొండ మండలం ముషంపల్లి గ్రామంలో రైతులు గన్నెబోయిన మల్లయ్య, బోర్ల రాంరెడ్డిని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.
ఆనాటి తెలంగాణ రైతుల దుస్థితికి, అవస్థలకి చిహ్నంగా నిలిచిన బోర్ల రాంరెడ్డిని, ఆయన దీన పరిస్థితిని కేసీఆర్ వందల సార్లు చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. ముషంపల్లికి చెందిన రాంరెడ్డి పేరు బోర్ల రాంరెడ్డిగా మారింది. గన్నెబోయిన మల్లయ్య యాదవ్, బోర్ల రాంరెడ్డి పరిస్థితులు తెలుసుకున్న తర్వాత మనసున్న ప్రతి ఒక్కరికి బాధ కలుగుతుంది. అందుకే మల్లన్నను ప్రత్యేకంగా కలిసేందుకు ఈరోజు ముషంపల్లికి రావడం జరిగింది. రాంరెడ్డి అన్నను కలిసినా, మల్లన్నను కలిసినా, కొంతమంది మహిళలను కలిసినా, గత పది సంవత్సరాలలో ఏ రోజు తాగునీటికి, సాగునీటికి కొరత రాలేదని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పంటలు ఎండిపోయినయ్, తాగునీరు దొరకని పరిస్థితి ఉందని తమ దీనావస్థను చెప్పుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు.

### కేసీఆర్ పర్యటన భయంతో.. నీళ్లను ఎత్తిపోస్తున్నారు..

ఇది కాలం తెచ్చిన కరువు కాదు, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని ప్రతి ఒక్కరు చెబుతున్నారు. ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రాజెక్టుగా చూపించాలని% రిజర్వాయర్లలో నీళ్ళు నింపకుండా ఈ ప్రభుత్వం నాటకాలు ఆడింది. కానీ కేసీఆర్ పర్యటన భయంతో నంది పంప్ హౌస్‌లో ఎల్లంపల్లి నుంచి నీళు ఎత్తిపోసి కరీంనగర్‌కు నీళ్లు వదిలారు. నిన్నటిదాకా కాళేశ్వరం ఫెయిల్ అయిందని చెప్పి.. కానీ ఇదే రోజు అదే బాహుబలి మోటార్లతో కరీంనగర్‌కు నీళ్లు అందిస్తున్నారు. కేసీఆర్ ఉన్నన్ని రోజులు నాగార్జునసాగర్ నుంచి మొదలుకొని% టేయిల్ ఎండ్ దాకా ప్రతి ఒక్కరికి సాగునీరు అందింది. గత పది సంవత్సరాలలో ఏనాడు ఒక బోరు వెయ్యాల్సిన పరిస్థితి రాలేదు. కానీ గత నాలుగు నెలల్లో ఆరు బోర్లు వేసిన పరిస్థితి ఉందని రాంరెడ్డి చెప్పారు. ఈరోజు రైతాంగం పరిస్థితి దారుణంగా ఉంది.. చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వల్ల కలిగింది ఈ దుస్థితి. వంద పది రోజులు అయినా కూడా% నీళ్లు అందించలేని అసమర్థ పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చింది. కేవలం కేసీఆర్‌ను బద్నాం చేయాలన్న దుర్మార్గపూరిత, చిల్లర తాపత్రయంతో లక్షల మంది రైతుల పంటలను ఎండబెట్టింది. ఎక్కడెక్కడ అయితే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేల పంట నష్టం అందించాలి. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు% కాంగ్రెస్ తెచ్చిన దుస్థితి.. కాబట్టి మీరు పరిహారం వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### రైతాంగానికి ధైర్యం చెప్పే బాధ్యత ప్రభుత్వానికి లేదా..?

ఇప్పటివరకు ముఖ్యమంత్రి కానీ, ఒక్క మంత్రి కానీ రైతుల వద్దకి వెళ్లి పరామర్శించిన పాపాన పోలేదు. కానీ ప్రధాన ప్రతిపక్షంగా మేము, మా నాయకుడు కేసీఆర్ తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా మూడు నాలుగు జిల్లాలు తిరిగి రైతులకు పరామర్శించి ధైర్యం చెబుతున్నారు. రైతాంగానికి ధైర్యం చెప్పే బాధ్యత ప్రభుత్వానికి లేదా..? ముఖ్యమంత్రి ఎక్కడున్నాడు% సమాధానం చెప్పాలి. రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన పొంకణాల పోతిరెడ్డి రేవంత్ రెడ్డి ఎక్కడ పోయిండు..? వెంటనే రుణమాఫీ చేయనందుకు రాష్ట్ర రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. రాష్ట్ర రైతాంగం పక్షాన మా బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుంది. ఇప్పటికే 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం. రైతులు ధైర్యంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం. వెంటనే క్వింటాల్‌కు రూ. 500 బోనస్‌ను అందించాలి. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైనా ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఒత్తిడి తీసుకువస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

### కరెంట్‌పై ఉత్తమ్ అవాస్తవాలు..

ఉత్తమ్ కుమార్ రెడ్డి సమస్యను పరిష్కరించకుండా ఉత్త మాటలు మాట్లాడుతున్నాడు. రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులంతా కూడా రాజకీయ చేరికల పైన దృష్టి పెట్టారు కానీ రైతాంగం సమస్యల పైన పెట్టలేదు. స్వయంగా ముఖ్యమంత్రి కేశవరావు ఇంటికి వెళ్ళినప్పుడు కూడా కరెంటు పోయింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంత బుఖాయించిన వాస్తవాలు వాస్తవాలే గాని అబద్ధాలు కావు. రాష్ట్ర మంత్రులకు దమ్ము, ధైర్యం ఉంటే రైతుల ముందుకు వచ్చి కరెంటు కోతలు, సాగునీటి కొరత లేదని చెప్పాలి. ఇదే మాట ముషంపల్లికి వచ్చి రైతులతో చెప్పాలని మంత్రులకు కేటీఆర్ సవాల్ విసిరారు.
తమ పంటలు అన్ని ఎండిపోయి అప్పుల పాలయ్యామని, కేసీఆర్ ఉన్నన్ని రోజులు రైతులు బాగున్నారని, మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని మల్లయ్య ఇటీవలే ఆకాంక్షించారు. మల్లయ్య వీడియో చూసి చలించిపోయిన కేటీఆర్.. నల్లగొండ వచ్చినప్పుడు తప్పకుండా కలుస్తా అని ట్విట్టర్‌లో తెలిపారు.. ఇచ్చిన మాట నిలుపుకుంటూ ఇవ్వాళ ముషంపల్లి గ్రామంలో రైతు మల్లయ్యను కేటీఆర్ కలిశారు.

# కేశవరావుకు మతిభ్రమించింది

మాజీ ఎమ్మెల్యే రసమయి విమర్శలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఎంపీ కేశవరావు కు మతి భ్రమించినట్లుందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మిలియన్ మార్చ్‌లో కేశవరావును కొడిగుడ్లతో కొట్టిన ఘటనలను గుర్తు చేసుకోవాలన్నారు. ఇవాళ పాట లేదు మాట లేదని కేశవరావు మాట్లాడుతున్నారని.. ఆయన భాష ఎవరికి అర్థం కాదన్నారు. కేశవరావు బిడ్డ అంటే ఎవరో తెలియదని.. అలాంటి ఆమెకు కేసీఆర్ హైదరాబాద్ మేయర్ పదవి ఇచ్చారన్నారు. పాటకు చరిత్ర లేకపోతే జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర గీతంగా ఎలా తీసుకున్నారని రసమయి ప్రశ్నించారు. తెలంగాణ సంస్కృతిని అవమానించడం కేకేకు సరికాదన్నారు. కేశవరావు వెంటనే కళాకారులకు క్షమాపణ చెప్పాలని రసమయి డిమాండ్ చేశారు. లేదంటే ఆయన ఇంటి ముందు ధూం ధాం నిర్వహిస్తామన్నారు. ఓట్ల కోసం గద్దర్ అన్నను వాడుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదట్నుంచి తెలంగాణ బతుకుల మీద విషం చిమ్ముతూనే ఉందన్నారు. కడియం కావ్యకు బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం లేదన్నారు. కడియం శ్రీహరి ఏ బడిలో చదువుకున్నారో.. ఎక్కడ బడి చెప్పారో ఎవరికీ తెలియదన్నారు. కడియం శ్రీహరి మాదిగ ద్రోహి అని.. మాదిగ జాతి అంటేనే ఆయనకు కళ్ల మంట అని రసమయి పేర్కొన్నారు. కడియం శ్రీహరి వైఖరి వల్లనే తాడికొండ రాజయ్య, ఆరూరీ రమేష్ వెళ్ళిపోయారని రసమయి అన్నారు. మాదిగలకు ఒక్క సీటు కూడా కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ మాదిగలకు సీటు ఇవ్వకపోతే చావు డప్పు కొడుతామన్నారు. వరంగల్‌లో కడియం శ్రీహరిపై చావు డప్పు కొడుతామని హెచ్చరించారు. ముసలి నక్కలన్నీ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతున్నాయని రసమయి అన్నారు. మా పార్టీ ఆదేశిస్తే తాను వరంగల్ నుంచి పోటీ చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు ఎన్ని సీట్లు ఇచ్చారనే దానిపై మందకృష్ణ మాదిగ అన్న ఎందుకు మాట్లాడం లేదని రసమయి ప్రశ్నించారు.

# అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

➢కాంగ్రెస్‌తో పాటే వచ్చిన కరువు ➢గద్వాల ఎమ్మెల్యే బండ్ల

**జోగులాంబ గద్వాల,నేటిధాత్రి:**
అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరువు వచ్చిందని, కరెంట్ కష్టాలు ప్రారంభమయ్యాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు సోమవారం జిల్లాలోని కేటిదొడ్డి మండలం ఉమిత్యాల గ్రామ శివారులో గల వ్యవసాయ పొలంలో ఎండిన పంటలను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానన్న ఆరు గ్యారెంటీలు అటకెక్కాయని ధ్వజమెత్తారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రూణమాఫీ అంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అన్నదాతలను పూర్తిగా ఆగం చేసిందని మండిపడ్డారు.

# బీజేపీ మతోన్మాదాన్ని అడ్డుకోవడమే లక్ష్యం

అందుకే కాంగ్రెస్‌లో చేరామన్న కడియం



**హనుమకొండ,నేటిధాత్రి:**
భాజపా మతోన్మాదాన్ని అడ్డుకోవడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లౌకికవాదాన్ని నిలబెట్టుకోవాలనే ఆ పార్టీలో చేరినట్లు చెప్పారు. తన కుమార్తె కావ్యతో కలిసి హనుమకొండలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఆయన కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అధికార పార్టీలో చేరినట్లు కడియం తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మరోసారి మోసం చేసేందుకే భారాస అధినేత కేసీఆర్ వస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ఆయనకు ఏటీఎంలా మారిందన్నారు. భారాస ప్రభుత్వ హయాంలో రైతులను పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్రంలో వచ్చిన కరవుకు గత ప్రభుత్వమే కారణమన్నారు. ఆ పార్టీ నేతలు ధర్నా చేస్తే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు.

# మోడీ ఫోటో పెట్టుకుంటే గెలవలేరు

➢అందుకే రామజపం చేస్తున్న బీజేపీ
➢కరీంనగర్ అభివృద్ధికి బండి చేసిందేమీ లేదు
➢మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు



**సిద్దిపేట,నేటిధాత్రి:**
పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నేతలు ప్రధాని మోదీ ఫోటోతో గెలిచే పరిస్థితిలో లేరని..అందుకనే అయోధ్య రాముడి ఫోటోతో ప్రచారం చేసుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రామజపం చేస్తున్న తీరే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాముడు అందరివాడన్నారు. 5 ఏళ్లలో కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ఎంపీ బండి సంజయ్ ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని చెప్పారు. తాను జిల్లాను ఎలా చేశానో ప్రజల అందరికీ తెలుసునని చెప్పారు. సోమవారం నాడు కోహెడ మండలంలోని శనిగరం పెద్ద చెరువును ఆకస్మికంగా సందర్శించారు. శనిగరం గ్రామంలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని , అక్కడ అవసరమైన బోర్ వేల్స్ వేసుకోవడంతో పాటు అదనపు మోటార్లు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ సెక్రెటరీతో పాటు స్పెషల్ ఆఫీసర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారం భమయ్యే లోపు పాఠశాలల్లో తరగతి గదులకు కలర్స్ వేయడంతో పాటు టాయిలెట్స్ నిర్మాణం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎండాకాలంలో ఈసారి ముందుగానే భూగర్భ జలాలు పడిపోయాయన్నారు. కాంగ్రెస్ (అనీనిణస।బబ) కరువు తెచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటున్నారని.. కానీ బీఆర్ఎస్ తెచ్చిన కరువు ఇదని ఎద్దేవా చేశారు. గ్రామానికి , మండలానికి, నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలకు ఏ సమస్య వచ్చిన తాను 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రతి గ్రామగ్రామాన పర్యటించి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. కొంతమంది భూ పంచాయతీలల్లో తనను ఇన్వాల్వ్ చేస్తున్నారని.. వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.



# ద్రోహం చేసిన వాళ్లను మళ్లీ చేర్చుకునే ప్రసక్తేలేదు

- ➤హనుమాన్ చాలీసాను 2 నిమిషాల్లో చదివేస్తాను.. బీజేపీకి హరీశ్‌రావు చురకలు
- ➤కడియం శ్రీహరి పోయాక పార్టీలో జోష్ కనిపిస్తోంది.
- ➤పదవులను, కూతురికి టికెట్‌ను తీసుకుని పార్టీకి ద్రోహం చేసిన శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలి
- ➤కడియంకు నైతిక విలువలు ఉంటే బీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- ➤కష్టపడే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుంది.
- ➤వరంగల్ తొలి నుంచి ఉద్యమాల గడ్డ. బీఆర్ఎస్‌కు అండగా ఉంది.
- ➤వరంగల్ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేసింది.
- ➤ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి.
- ➤ఢిల్లీలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు. దానికి ఓటు వేయడం వ్యర్థం.

**హరీశ్‌రావు**

స్టేషన్ ఘన్‌పూర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికైన కడియం శ్రీహరి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
కడియం శ్రీహరి బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత కార్యకర్తల్లో జోష్ ఎక్కువగా కనబడుతోంది. కసి ఎక్కువగా కనబడుతోంది. స్టేషన్ ఘన్‌పూర్ ఉప ఎన్నికలో పని చేసిన ఉత్సాహం ఇవాళ మీలో కనబడుతోంది. పార్టీకి ద్రోహం చేసిన కడియం శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలనే కసి కార్యకర్తల్లో కనబడుతుంది. ఆయన బిడ్డకు ఎంపీ టికెట్ తీసుకుని, అందరితో సమావేశాలు పెట్టించి చివరి క్షణంలో పార్టీ మారారు. ఇలాంటి ద్రోహులకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు హరీశ్‌రావు.

### శ్రీహరికి ఏం తక్కువ చేయలేదు..

పార్టీ మారడమంటే కార్యకర్తల మనోస్థైరాన్ని దెబ్బతీయడం, పార్టీని అవమానపరచడమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో శ్రీహరికి ఏం తక్కువ చేయలేదు. డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశాలు ఇచ్చింది పార్టీ. ఆయన జీవితాంతం రుణపడి ఉన్న కూడా పార్టీకి తక్కువే. పార్టీ మారేది లేదు.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని పలు వేదికలపై చెప్పారు.






**వరంగల్ జిల్లా ,నేటిధాత్రి:**
రాష్ట్రంలోని బీజేపీ నేతలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు చురకలంటించారు. వీళ్లే భక్తులు అన్నట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మనం కూడా దేవుళ్లను పూజిస్తామని, తాను రెండు నిమిషాల్లోనే హనుమాన్ చాలీసా చదివేస్తానని హరీశ్‌రావు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.
పదేండ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు చేసిందేమీ లేదు. బీజేపీ మాట వింటే జోడి.. వినకపోతే తెల్లారి ఈడీ.. ఇది ఇవాళ ఈ దేశంలో రాజకీయ పరిస్థితి. విదేశాల్లో నల్లధనం తెస్తామని, ఒక్కోక్కరి అకౌంట్‌లో 15 లక్షలు వేస్తామన్నారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. ఈ పదేండ్లలో ఒక కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారు. నల్లచట్టాలు తెచ్చి రైతులను పొట్టన పెట్టుకుంది బీజేపీ ప్రభుత్వం. పెట్రోల్, డిజీల్ ధరలు పెంచారు. బీజేపీ పాలనలో ఈ దేశంలో ఆకలి, పేదరికం, నిరుద్యోగం పెరిగింది. బీజేపీ పాలనలో సీబీఐ, ఈడీ కేసులు మాత్రం పెరిగాయని హరీశ్‌రావు మండిపడ్డారు.
ఇంటికో యాదాద్రి లడ్డూ పంచి రాజకీయాలు చేయలేదు..
బీజేపోళ్లు ఏమన్న అంటే రామాలయం అంటారు. రాముడిని అందరం మొక్కుతాం. మనం కూడా హనుమాన్ చాలీసా చదువుతాం. బీజేపోళ్లకు వస్తదో.. రాదో తెల్వదు కానీ.. తాను హనుమాన్ చాలీసా రెండు నిమిషాల్లో చదువుతాను. హనుమాన్ చాలీసా చదవనిదే, పూజ చేయనిదే బయటకు వెళ్లాం. దేవుడు అందరివాడు. బీజేపోళ్లకు మాత్రమే దేవుడు అన్నారని అనుకుంటారు. అద్భుతమైన యాదాద్రి కట్టారు కేసీఆర్. మనం కూడా అక్షింతలు పంచినట్టు.. ఇంటికో యాదాద్రి లడ్డూ పంచి రాజకీయాలు చేయలేదు. రాజకీయాలకు దేవుళ్లను వాడుకోలేదు. బీజేపీ నాయకులు చేసింది ఏం లేదు కాబట్టి మతం పేరిట రాజకీయాలను చేస్తున్నారు. జాతీయ పార్టీలకు గులాం గిరి చేసేవాళ్లు కావాల్నా.. తెలంగాణ గళం వినిపించే వాళ్లు కావాల్నా ఆలోచించాలి అని వరంగల్ ప్రజలకు హరీశ్‌రావు సూచించారు.

### కాకతీయ తోరణాన్ని ముట్టుకుంటే వరంగల్ జిల్లా అగ్నిగుండమే : హరీశ్‌రావు

సీఎం రేవంత్ సర్కార్ కాకతీయ తోరణాన్ని ముట్టుకుంటే వరంగల్ జిల్లా అగ్నిగుండం అవుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హెచ్చరించారు. కాకతీయ తోరణం వరంగల్ జిల్లా ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని హరీశ్‌రావు పేర్కొన్నారు. వరంగల్‌లో వెయ్యి పడకల ఆస్పత్రికి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. మహబూబాబాద్, జనగామ, ములుగు, నర్సంపేట, భూపాలపల్లికి మెడికల్ కాలేజీలు ఇచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. అంతేకాకుండా వరంగల్ జిల్లాకు టెక్స్‌టైల్ పార్కు, వెటర్నరీ యూనివర్సిటీ ఇచ్చాం. ఇవాళ రేవంత్ తెలంగాణ చిహ్నంలోని కాకతీయ తోరణం తీసేస్తా అంటున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని అంటున్నాడు. కాకతీయ తోరణాన్ని ముట్టుకుంటే వరంగల్ జిల్లా అగ్నిగుండం అవుతుంది. కాకతీయ తోరణం వరంగల్ జిల్లా ప్రజల ఆత్మగౌరవ ప్రతీక. ఒక వేళ ఆ చిహ్నంలో కాకతీయ తోరణం తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా భూస్థాపితం చేస్తారు వరంగల్ జిల్లా ప్రజలు. రేవంత్ రెడ్డి ఏదో ఒక రకంగా కేసీఆర్ మీద అపవాదులు వేయాలని చూస్తున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.

### ఈ వంద రోజుల్లో ఉద్దెర మాటలే తప్ప ఉద్ధరించింది ఏం లేదు..

కాంగ్రెస్ నాయకులు ఏదో ఉద్ధరిస్తారు అనుకున్నారు.. కానీ అన్నీ ఉద్దెర మాటలే అన్నది ప్రజలు గుర్తించారు. ఈ వంద రోజుల్లో ఉద్దెర మాటలే తప్ప ఉద్ధరించింది ఏం లేదు. అన్నీ ఫేక్, లీక్ వార్తలే. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. హామీలు అమలు కాలేదు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది. మనం ప్రజలకు వద్దకు వెళ్లి వివరించాలి. నిన్న కేసీఆర్‌కు అద్భుతమైన ప్రజాస్పందన లభించింది. కడియం లాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, వారికి పార్టీ అండగా ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

**కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి :**
అవసరమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటాను కానీ పార్టీ మారనని పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. నీతి, నిజాయితీ, విలువలు ఉంటే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### దొంగతో కాంగ్రెస్ కండువా కప్పించుకున్నాడు..

పలు సందర్భాల్లో కడియం శ్రీహరి రేవంత్ రెడ్డిని దొంగతో పోల్చారు. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయనకున్న రేవంత్ మాటలకు కడియం కౌంటర్ ఇచ్చారు. రేవంత్ ఓ దొంగ అని తీవ్ర విమర్శలు చేసిన కడియం.. ఇవాళ అదే దొంగతో కాంగ్రెస్ కండువా కప్పించుకున్నాడు. ఈ వయసులో ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

### బీఆర్ఎస్ తప్పకుండా అధికారంలోకి వస్తుంది..

కేసీఆర్ తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన నాడు పట్టుమని పది మంది లేరు. జయశంకర్ సార్ దీవెనతో ఉద్యమాన్ని ప్రారంభించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు కేసీఆర్. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తప్పకుండా అధికారంలోకి వస్తుంది. చరిత్ర చూస్తే కాంగ్రెస్ గవర్నమెంట్ ఏ రాష్ట్రంలో కూడా ఐదేండ్లు కంటే ఎక్కువ లేదు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఐదేండ్లు మాత్రమే ఉంది. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు హరీశ్‌రావు.

# నేను పక్కా లోకల్ మనిషిని



- ➤ఇక్కడే పుట్టాను..ఇక్కడే పెరిగాను
- ➤నటుడు బాబూమోహన్ వెల్లడి

**వరంగల్,నేటిధాత్రి:**
తాను పుట్టింది వరంగల్‌లోనేనని ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడు బాబు మోహన్ వెల్లడించారు. ఈ నగరంతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ నగరానికి ఎప్పుడు వచ్చినా తన అడ్డా మాత్రం కరుణపురంలోనే అని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రజాశాంతి పార్టీ నుంచే తాను ఎంపీగా పోటీ చేస్తానని బాబూ మోహన్ స్పష్టం చేశారు. తాను వేరే పార్టీ నుంచి పోటీ చేస్తానని కొందరు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. చీప్ రాజకీయాలు చేయవద్దంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ ప్రజలు తనను గెలిపించాలని... అందరూ శెభాష్ అనేలా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌లాగా తమ పార్టీ అధినేత కేఏ పాల్ అబద్దాలు చెప్పరనన్నారు. టికెట్ ఇస్తామని చెప్పి బీజేపీ నేతలు మోసం చేశారని.. ఆ పార్టీ నేతల వ్యవహారశైలిపై మండిపడ్డారు. తాను గెలిచిన తర్వాత పేదలందరికీ పింఛన్లు ఇప్పిస్తానని.. అలాగే ఉచిత విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తానని బాబూ మోహన్ ప్రకటించారు.

# ఫోన్ ట్యాపింగ్‌లు...డబ్బుల పంపిణీ ప్రకంపనలు !

**నేటిధాత్రి డెస్క్:**
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ లాగితే అనేక విషయాలు బయట పడుతున్నాయి. ఇందులో టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యలంలో ఎన్నికల్లో డబ్బుల పంపిణీ జరిగినట్లు తాజాగా గుర్తించారు.ఎన్నికల్లో గెలవడానికి, విపక్షాలను నిలవురించడానికి ఎంతగా అధికార దుర్వినియోగం జరిగిందో గమనించవచ్చు. నిజంగా ఇంత దారుణం జరగడం క్షమించరాని నేరంగా పరిగణించాలి. ఎన్నిక ల్లో గెలవడం కోసం పోలీసులను ఉపయోగించుకుని బయటపడుతన్నామన్న ధీమాతో ఉన్నప్పటికీ ప్రజలు ఇచ్చిన సాక్‌తో కెసిఆర్ మైండ్ బ్లాక్ అయ్యింది. ఎపిలోనూ ఇంతకాలం ఇదే తరహాలో వ్యవహారం నడిచిందని తెలుస్తోంది. అక్కడా ప్రభుత్వం మారితేనే అసలురంగు బయటపడుతుంది. గతంలో వైఎస్ హయాంలో 108 వాహనాల్లో డబ్బుల సరఫరా జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడేమో పోలీసుల సమక్షంలోనే ఇలా డబ్బుల చేరవేత జరిగిందన్న ఆరోపణలు రావడం దుర్మార్గమైన కిరాతక చర్యగా చూడాలి. ప్రజలకోసం అని బయలుదేరి రైతులను పరామర్శించేందుకు వెళ్లిన కెసిఆర్ హుంకరింపులు చూస్తే సాధారణ తెలంగాణ వాసులు గుండెలు మండుతున్నాయి. ఆయనలో ఉన్న అసహనం బయట పడుతుంది. ఇన్ని అవకతవకలు బయటపడుతున్నా ఒక్కమాట కూడా మాట్లాడకుండా, ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేయడం..దొంగేదొంగ అన్నట్లుగా ఉంది. ఇంతకాలం కెటిఆర్, హరీష్ రావు, కవితలు మాత్రమే ఇలా అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు కెసిఆర్ కూడా తన అక్కసును వెళ్లగక్కు తున్నారని అర్థం అయ్యింది. అధికారం పోవడంతో కెసిఆర్ రంకెలు వేస్తున్నారు. కెసిఆర్ హయాంలో సిట్ అధికారులు ఎంత అరాచకంగా వ్యవహరించారో ఇప్పుడు తెలంగాణ పోలీసుల విచారణలో బయట పడుతుంటే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. కొంతమంది అధికారులు ఉన్నతస్థాయి ఆదేశాల మేరకు తాము పోలీస్ అధికారులం అన్న విషయం విస్మరించి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకంటే అధ్వానంగా డబ్బులను కూడా పంచారన్న విషయం చూస్తుంటే ఎంతగా బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. విచారణ సమయంలో ఇప్పుడు అదుపులోకి తీసుకున్న పోలీసు అధికారుల్లో అత్యధికులు కెసిఆర్ సామాజిక వర్గానికి చెందినవారు కావడం కూడా కులగజ్జితో ఎంతకు తెగించారన్న విషయం మరింత ఆగ్రహం కలిగిస్తోంది. అంటే కులరక్కసి ఎంతగా పనిచేసిందో అర్థం చేసుకోవచ్చు. ఒకే సామాజిక వర్గానికి చెందిన కొందరు పోలీసు అధికారులు విచ్చలవిడితనంతో తెలంగాణను గుప్పిట పెట్టుకుని అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారన్నది ప్రజలకు తెలిసి వస్తోంది. ఇప్పుడు పలువురుని ప్రశ్నిస్తే మా ఫోన్లు కూడా ట్యాపింగ్‌లో ఉన్నాయిని చెబుతున్నారు. ఏకంగా ఓ బిల్డర్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ చేసి తనను బెదరించి కోట్లు కొల్లగొట్టారని ఆరోపించాడు. ఇప్పుడా విషయంలోనూ విచారణ సాగుతోంది. కెసిఆర్ ప్రభుత్వం గద్దె దిగాక ...స్వేచ్ఛ వచ్చింది.. ఫోన్లు మాట్లాడే స్వేచ్ఛను పొందామని ప్రొఫెసర్ కోదండరామ్ చెప్పడం చూస్తే వీటి ఆగడాలు ఎంతగా మితిమీరి పోయాయో గమనించవచ్చు. ఎపిలోనూ ఇలాంటి తతంగమే జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. టిడిపి ఈ విషయంలో ఆరోపణలు చేస్తూనే ఉంది. అంటే తెలుగు రాష్ట్రాల్లో ఫోన్ ట్యాపింగ్ అన్నది ఒకే తరహాలో సాగిందని అర్థం చేసుకోవచ్చు. ఇరువురు ప్రభుత్వాధినేతలు కూడ బలుక్కుని చేశారని అనిపిస్తోంది. ఇకపోతే తమ ఫోన్లు ట్యాపింగ్ అవుతున్నాయి, దీంతో తమ కార్యకర్తలను అరెస్ట్ చేస్తున్నారని పిసిసి చీఫ్‌గ ఆఉన్న సమయంలో రేవంత్ తీవ్ర ఆరోపణలు చేశారు. నాటి ఇంటిలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు పేరు చెప్పి గట్టి హెచ్చరికుల చేశారు. ఈ క్రమంలో ఆనాటి ప్రభుత్వంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్కేంద్రంగా సాగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్రధారిగా భావిస్తున్న టి.ప్రభాకర్‌రావు పోలీసుల ఎదుట లొంగి పోనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు అరెస్టయిన పోలీసు అధికారులు.. దర్యాప్తులో ప్రభాకర్‌రావు చెప్పినట్లు చేశాం అంటూ వాంగ్మూలం ఇవ్వడంతో అన్ని వేళ్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ వైపే చూపుతున్నాయి. దాంతో ప్రభాకర్‌రావు అమెరికా నుంచి తిరుగు ప్రయాణ మయ్యారనే సంకేతాలు వస్తున్నాయి. గత ప్రభుత్వం చెప్పింది మేం చేశాం ప్రభాకర్ రావు ఇప్పటికే



ఓ పోలీస్ అధికారితో వ్యాఖ్యానించారనే విషయం తెలిసిందే..!మొత్తంగా టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎస్డీ) రాధాకిషన్‌రావు దర్యాప్తులో చెబుతున్న విషయాలు విస్తు గొలిపేవిగా ఉన్నాయి. తెలంగాణలో ఎన్నికల సందర్భంగా వారు ఏం చేశారో కూడా విచారణ సందర్భంగా నిందితులైన అధికారులు చెప్పుకొచ్చారు. ప్రత్యర్థి రాజకీయ పార్టీలు నగదు తరలించకుండా కట్టడి చేయడంతోపాటు అధికార పార్టీకి చెందిన నగదును పోలీసు వాహనాల్లో తరలించామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొందరు అధికారులు తమ పరిమితిని అతిక్రమించి వ్యవహరిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. రేపు ఆంధప్రదేశ్‌లో ప్రభుత్వం మారితే అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించిన అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులపై టెలిగ్రాఫ్ చట్టం ప్రయోగించాలని తెలంగాణ పోలీసులు నిర్ణయించుకొని న్యాయస్థానం అనుమతి కోరారు. న్యాయస్థానం అనుమతిస్తే నిందితులపైన టెలిగ్రాఫ్ చట్టం కింద కేసు పెడతారు. అప్పుడు విచారణలో నేరం రుజువైతే ఉద్యోగాలు పోవడమే కాకుండా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. మొత్తంగా కేసీఆర్ ప్రభుత్వం ఎంత అడ్డగోలుగా వ్యవహరించిందో తెలిపే సంఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. వీటన్నిటి పైనా విచారణ చేయించి కఠినంగ ఆశిక్షిస్తే తప్ప అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ నేతలు చేసిన ఆగడాలకు అడ్డుకట్టవేయలేం. ఇలాంటి నేతలను గుర్తించి ప్రజలు వారిని దూరం పెట్టాలి. ఇలాంటి వారిని ఆదరిస్తే నష్టపోయేది ప్రజలే అని తెలుసుకోవాలి.

# పోలింగ్ సిబ్బంది కి పక్కా గా శిక్షణ అందించాలి

♦ వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్

**వేములవాడ, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కి శిక్షణా తరగతులు సక్రమంగా వారికి పూర్తి అవగాహన ఉండేలా శిక్షణ కార్యక్రమం లు నిర్వహించాలని వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని ఎన్. ఐ .సి. సమావేశ మందిరంలో లో వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసీడింగ్ సహాయ ప్రిసీడింగ్ అధికారులు చేయవలసిన విధులపై సెక్టోరల్ అధికారులు మాస్టర్ ట్రైనర్లకు పి.పి.టి ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అర్.డి. ఓ. అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండటం చాలా కీలకమని, ముఖ్యమైన నిబంధనల పట్ల అవగాహన ఉంటే పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ ఎలాంటి పొరపాట్లు జరగకుండా సజావుగా జరుగుతుందని అన్నారు. పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ,వివి ప్యాట్ల కనెక్షన్లు,



వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివి ప్యాట్లు ప్రజలకు మరింత భరోసా కలిగించేందుకు భారత ఎన్నికల కమిషన్ 2017 నుంచి వాడకలోకి తీసుకుని వచ్చిందని, ఈవిఎం యంత్రాలకు వివి ప్యాట్ల కనెక్షన్ పకడ్బందీగా చేయాలని, పోలింగ్ కేంద్రంలో ఈవీఎంత్రాలను పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సి.పి. ఓ /ట్రైనింగ్ నోడల్ అధికారి పి.బి. శ్రీనివాస చారి మాస్టర్ ట్రైనర్స్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి కరపత్రాలు ఆవిష్కరణ

**కారేపల్లి నేటిధాత్రి:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామంలో కరపత్ర ఆవిష్కరణ జరిగింది భారత రాజ్యాంగం వర్ధిల్లాలి మనువాద భావన నశించాలని 14 ఏప్రిల్ 2024 మహానియుని జయంతిని అశేష ప్రజానీకం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని బీఎస్పీ నాయకులు బానోత్ నెహ్రూ నాయక్ మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంతెన వసంతరావు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బుర్ర స్వామి జిల్లా నాయకులు ముక్తి రామ్మూర్తి



సామాజిక నాయకులు బీఎస్పీ నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

♦ ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ నాయకులు.

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సంవత్సరం ముగిసినప్పటికీ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ చెల్లించకపోవడం దారణమని,వెంటనే స్కాలర్షిప్ విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా నాయకులు కనుకుంట్ల సన్నీ గౌడ్ అన్నారు. సోమవారం రామకృష్ణాపూర్ లో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 7800 కోట్ల పైచిలుకల పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్స్ ఉన్నాయని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలకు విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభించడానికి ముందే



విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్స్ ఫీజులు ఎంగేజ్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని, బడ్జెట్ కళాశాలలు మూసివేత దిశగా వెళున్నాయన్నారు. ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా పాలసీలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మండల కార్యదర్శి యువరాజ్, రామకృష్ణాపూర్ పట్టణ కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి గా ఎంపీ గా పోటీ చేయనున్న ఉట్ల శ్రీనువాస్

**ముత్తారం, నేటిధాత్రి:**
రానున్న పార్లమెంటు ఎలక్షన్లో స్వతంత్ర అభ్యర్థిగా పెద్దపల్లి ఎంపీ గా ఊట్ల శ్రీనివాస్ పోటీ చేయబోతున్న సందర్భంగా విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీనమైన సబ్బండ జాతుల ప్రజలు నన్ను ఆశీర్వదించి పెద్దపల్లి ఎంపీ గా గెలిపించాలని నిరుపేద కుటుంబం నుండి ముందుకు వచ్చిన నన్ను వచ్చే పార్లమెంటు ఎలక్షన్లో ఎంపీ గా గెలిపిస్తే పేద ప్రజల పక్షాన నిలబడి పేద ప్రజల కోసం పార్లమెంటులో ప్రశ్నిస్తానని మీకు అందుబాటులో వుంటూ మీ పక్షాన ఉంటానని ప్రజలను కోరారు



# బి ఆర్ ఎస్ హయాంలోనే రైతాంగానికి దగా..!

♦ వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



**హసన్ పర్తి/ నేటిధాత్రి:**
హనుమకొండ జిల్లా సుబేదారి లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు నివాసంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ.. బి ఆర్ ఎస్ హయాంలోనే.. రైతంగానికి అన్యాయం జరిగిందని, వాళ్ల తీరు చూస్తుంటే.. బట్ట కాల్చి మీద వేసే చందనంగా వాళ్ల తీరు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలతో ఆరు గ్యారెంటీలను అమలు చేసుకుంటూ.. ముందుకు వెళ్తోంది అన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాసంకు చేరుకోగా.. వారికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. వారు కూడా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు సన్మానించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గారి వెంట డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, హనుమకొండ జిల్లాల కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట నరసింహారెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, వరంగల్, బొంపెల్లి దేవేందర్ రావు, జిల్లా నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

➤ సిఆర్పిఎఫ్, పిఓడబ్ల్యు ఎంవిఎఫ్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి.



**హైదరాబాద్, నేటిధాత్రి:**
వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పెట్ మండల కేంద్రంలో గల అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మెరుగైన వసతులు కల్పించి హాస్టల్ నిర్లక్ష్యానికి కారణమైన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఆర్పిఎఫ్, పిఓడబ్ల్యు, ఏఐకేఎంఎస్, ఎంవిఎఫ్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, మరియు సిడబ్ల్యుసి లకు వినతి పత్రాలను సమర్పించారు. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ విచారణ చేపడతామని ప్రజా సంఘాల బృందం సభ్యులకు హామీ ఇచ్చారు. సిడబ్ల్యుసి స్పందిస్తూ హాస్టల్ లో నెలకొన్న సమస్యల పైన పూర్తి విచారణకు కమిటీని వేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్, పిఓడబ్ల్యు ఎంవిఎఫ్ ప్రజా సంఘాల నాయకులు సిఆర్పిఎఫ్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ , పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి వై గీత, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ హాస్టల్ అధ్వాన పరిస్థితుల పట్ల సరైన సమగ్ర విచారణ జరిపించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ హాస్టల్ ను వికారాబాద్ జిల్లా కేంద్రంలోకి మార్చాలని అన్నారు. జిల్లాలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం కావడానికి పూర్తిగా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమే సమస్యల పైన స్పందించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారుల పైన చర్యలు లేకపోవడం వల్లనే ఇలాంటి పరిస్థితులు నెలకొంటున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్, పిఓడబ్ల్యు,ఏఐకేఎంఎస్, ఎంవిఎఫ్ ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య, రాములు, ఆశ ఉమా, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

♦ ఆకులవారి గణపురం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన కలెక్టర్.

♦ జిల్లాలో మొదటి విడతగా 22 కేంద్రాలు ప్రారంభం

**ములుగు జిల్లా, నేటిధాత్రి:**
ములుగు జిల్లా ఏటూరు నాగారం ఆకులవారి గణపురం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి తో కలిసి ప్రారంభించారు అనంతరం ఏటూరు నాగారం మండలంలోని రైతు వేదికలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు పై శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించడం కోసం 144 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో సోమవారం నుంచి ములుగు 3 వెంకటాపూర్ 3, గోవిందరావుపేట 3, తాడ్వాయి 3, ఏటూరు నాగారం 3, మంగపేట 2, వెంకటాపురం 2 కన్నాయిగూడెం 1 వాజేడు 1 మండలాలలో రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఏప్రిల్ రెండవ వారం లో



73 , మూడవ వారం లో 49 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు రైతులు కష్టపడి శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపై రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యానికి ప్రభుత్వం 2,203 రూపాయలు , సాధారణ రకం వరి ధాన్యానికి 2,183 రూపాయల మద్దతు ధర తో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రంలో పండించిన ధాన్యం మన జిల్లాలోకి రాకుండా వాజేడు మండలం పేరూరు గ్రామం లో అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశామని మూడు షిఫ్ట్ లలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు రైతులు కాలానుగుణంగా పంట మార్పిడి పై దృష్టి పెట్టాలని వేసవికాలంలో తక్కువ నీరుతో పండించే పంటలపై అవగాహన పెంచుకొని సాగు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఏ వో విజయ్ చంద్ర , డి సి ఓ సర్దార్ సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, స్థానిక ఎమ్మార్వో జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ రంజిత్ రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్న వైనం

**కూకట్పల్లి, నేటిధాత్రి:**
చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సమక్షం లో, 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పీజేఆర్ నగర్ కు చెందిన సీనియర్ నాయకులు భాస్కర్ కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్,అనిల్ రెడ్డి, యాదగిరి,పోశెట్టిగౌడ్,మోజెస్,రవీందర్,రాజు,బాలస్వామి సాగర్,తదితరులు పాల్గొన్నారు.



# గుండాల మండల కేంద్రంలో ఆధార్ అప్డేట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి



**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం లో దాదాపుగా పద్దెనిమిది వేల జనాభా కలిగి ఉన్న ఏజెన్సీ మండలం ఇక్కడ ఆదివాసి గిరిజన,గిరిజనేతర పేద ప్రజలు జీవిస్తున్నారు. మండల కేంద్రంలో ఆధార్ అప్డేట్ సెంటర్ లేకపోవడం వలన మండల పరిధిలోనే వివిధ గ్రామాల ప్రజలు ఆధార అప్డేట్ చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుండాల నుండి 60 కిలోమీటర్లు ఉన్న ఇల్లందుకు వెళ్లి ఆధార్ అప్డేట్ చేవించుకోవలసి వస్తుంది గుండాల నుండి ఇల్లందు వెళ్లిన అక్కడ అదే రోజు అప్డేట్ అవుతుందని నమ్మకం లేదు మళ్లీ రెండవసారి మూడవసారి వెళ్లాల్సి వస్తుంది ముఖ్యంగా వృద్ధులు పిల్లలు వికలాంగులు ఆధార్ అప్డేట్ చేయించు కో లేని పరిస్థితి ఉంది కావున ఏజెన్సీ ప్రాంతమైన గుండాల మండల కేంద్రంలో ఆధార్ అప్డేట్ సెంటర్ ఏర్పాటు చేసి మండల ప్రజల ఈ సమస్యను పరిష్కరించాలని గుండాల మండల తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్ )అధ్యక్ష కార్యదర్శులు సనప కుమార్,పూనెం మంగయ్య, ప్రగతిశీల విద్యార్థి సంఘం పిడిఎస్యూ భద్రాద్రి కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి భానోత్ నరేందర్,మండల నాయకులు తెల్లం రాజు, కోడూరి జగన్,మోకాళ్ళ ఆజాద్,ఈసం కృష్ణ,కుంజ నరేష్,ఈసం లక్ష్మీనారాయణ,ఊకే శ్రావణ్,ఈసం ప్రభాకర్, ఎట్టి వెంకన్న,పూనెం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరాంకు ఘన స్వాగతం పలికిన ఖాదర్

**వనపర్తి, నెటీదాత్రి:**
తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం గద్వాల కు వెళుచు మార్గమధ్యంలో కొత్తకోట బైపాస్ దగ్గర ఆగారు వనపర్తి జిల్లా తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎంఏ ఖాదర్ పాష ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పూల బోకే అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ కోదండరాం ప్రజలను అన్ని పార్టీల రాజకీయ నాయకులను ఏకం చేసి తెలంగాణ రావడానికి కృషి చేశారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా జన సమితి నాయకులు వెంకట్ రెడ్డి



పట్టణ అధ్యక్షులు రఘు నాయుడు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చుక్క రాజు వాల్మీకి సంఘం జిల్లా కన్వీనర్ దేవన్న నాయుడు జిఎం గౌస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిసగోని సత్యం గౌడ్

**ఎండపల్లి, నేటిధాత్రి:**
ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్ ఆధ్వర్యంలో నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుల్లకోట గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్ అలాగే కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవాలయాల్లో పూజలు చేసి ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఎల్లప్పుడూ ఆ దేవుని దీవెనలు ఉండాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దేవుని మనసారా వేడుకొని తన పేరు మీద అర్చన చేయించి త నివాసంలో కలిసి జన్మదిన



శుభాకాంక్షలు తెలిపారు ఈ వేడుకలో ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీజ మల్లేశం మాజీ ఎంపీటీసీ ధ్యావమైపాల్ రెడ్డి యూత్ అధ్యక్షులు గోనే సురేష్ మండల నాయకులు పొన్నం లక్ష్మణ్ గోనె పరమేష్ గుండ మహేష్ గొల్లపల్లి తరుణ్ జిల్లెల్ల స్వామి షేక్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల సమస్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల శాఖ తరపున స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పణ



**చందుర్తి, నేటిధాత్రి:**
ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ "ఎండిపోయిన వరి పంట పొలాలకు తక్షణమే ఎకరం 25000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి క్వింటా ధాన్యానికి 500 చొప్పున బోనస్ ప్రకటించాలని కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని" రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతకుంట గంగాధర్, పేరుక గంగరాజు, గడి కొప్పుల జీవన్, ఆది రవి, మెంగని రాజేందర్ శ్రీనివాస్, అయోధ్య పరశురాములు, బోరిగాయ తిరుపతి, మర్రి రాజు, సంపునూరి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ధాత్రి



## మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్ ఇవే..!

మార్చిలోనే భానుడి ప్రతాపంతో ఎండ తాకిడి మొదలైంది. మధ్యాహ్న సమయంలో బయటకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి. వేసవి తాపం తీర్చుకునేందుకు జనం పండ్ల రసాలు వంటివి తీసుకోవడం సహజం. అయితే మధుమేహులు తమ షుగర్ లెవెల్స్ పెంచని సమ్మర్ డ్రింక్స్‌ను ఎంచుకోవడం మేలు. ఎలాంటి పరిస్థితులోనూ పండ్ల నుంచి తీసిన రసాన్ని మధుమేహులు తీసుకోరాదని బెంగళూర్‌కు చెందిన డైటీషియన్ నిధి నిగం హెచ్చరిస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్‌లో పండులో ఉన్నంత ఫైబర్ ఉండదని దీంతో వెనువెంటనే షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. అయితే ప్రత్యామ్నాయ సమ్మర్ పానీయాలతో మధుమేహులు తమ దాహార్తి తీర్చుకోవచ్చని సూచిస్తున్నారు.

డయాబెటిక్‌తో బాధపడేవారు వారి షుగర్ లెవెల్స్ పెరగకుండానే హైడ్రేట్‌గా ఉండేందుకు ఇంటి నుంచే కొన్ని సహజసిద్ధమైన, ఆరోగ్యకర కూలింగ్ డ్రింక్స్ తయారుచేసుకోవచ్చని డైటీషియన్ కవితా దేవ్‌గన్ చెబుతున్నారు. భోజనానికి ముందు ఈ సమ్మర్ డ్రింక్స్



తీసుకోవాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఇక మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్‌ను పరిశీలిస్తే..

**సబ్జా సీడ్స్‌తో కొబ్బరి నీరు,చియా సీడ్ డ్రింక్,కోకుమ్ షర్బత్,మజ్జిగ, క్రాన్‌బెర్రీ జ్యూస్,వెజిటబుల్స్ జ్యూస్**

## స్ట్రాబెర్రీస్, ద్రాక్ష తినేముందు ఇలా చేయండి..!

స్ట్రాబెర్రీస్, ద్రాక్ష సీజన్ ప్రారంభం కావడంతో వీటిని చాలా మంది ఆస్వాదిస్తుంటారు. అయితే వీటిని తినే ముందు కొన్ని జాగ్రత్తలు పాటించాలని వీటిని సరైన రీతిలో శుభ్రం చేయకుండా తీసుకుంటే గొంతు నొప్పి సహా పలు ఇన్ఫెక్షన్లు వెంటాడతాయని ఆరోగ్య సంరక్షకులు చందర్ అస్రానీ చెబుతున్నారు.

ఈ పండ్లపై మిగిలిఉండే ఎరువులు, రసాయనాలను తొలగించేందుకు ఉప్పు నీటిలో 20 నిమిషాల పాటు నానబెట్టి ఆపై డ్రై క్లాత్‌తో తుడిచిన తర్వాతే వాటిని తీసుకోవాలని సూచిస్తున్నారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే అస్వస్థతకు లోనయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.




## సమతుల ఆహారమే.. మన ఆరోగ్యానికి హామీ

మన ఆరోగ్యానికి సమతుల ఆహారమే హామీ ఇస్తుంది. రోజువారీ భోజనంలో అన్నంతోపాటు ఐదు రకాల రంగురంగుల కూరగాయలను సమపాళ్లలో తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేస్తే తినే పళ్లాన్నే కాకుండా మన జీవితాన్నీ రంగులమయం చేసుకోవచ్చు, ఆరోగ్యంగా బతికేయొచ్చు.



**పాలకూర**

30 గ్రాములు తీసుకోవాలి. రోజువారీ విటమిన్ ఎ అవసరంలో 16 శాతం లభిస్తుంది. అలానే విటమిన్ కె 120 శాతం అందుతుంది. క్యాన్సర్ ముప్పును పాలకూర తగ్గిస్తుంది.



**క్యారట్లు**

128 గ్రాములు తీసుకోవాలి. వీటిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. రోజువారీగా అవసరమైన ఎ విటమిన్‌లో 119 శాతం దీన్నుంచి లభిస్తుంది. క్యాన్సర్ నివారణకు వీటిలో ఉండే బీటా కెరోటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ దోహదపడుతుంది.





**బ్రకోలిజి**

91 గ్రాముల బ్రకోలి నుంచి రోజువారీ విటమిన్ కె 77 శాతం లభిస్తుంది. విటమిన్ సి 90 శాతం అందుతుంది. అదనంగా ఫోలేట్, మాంగనీస్, పొటాషియం కూడా లభిస్తాయి. ఇది కూడా క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. గుండెజబ్బులకు సంబంధించిన ఇన్‌ఫ్లమేటరీ కారకాలను నియంత్రిస్తుంది.

**పచ్చి బటానీలు**

160 గ్రాముల బటానీల్లో 9 గ్రాముల ఫైబర్, 9 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఎ, సి, కె విటమిన్లు, రిబోఫ్లెవిన్, థయామిన్, నియాసిన్ లాంటి బి కాంప్లెక్స్ విటమిన్లు, ఫోలేట్ సమృద్ధిగా ఉంటాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, ట్యూమర్ల ముప్పు తగ్గడానికి పచ్చి బటానీలు దోహదపడతాయి.

## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

## ఈ డీటాక్స్ డ్రింక్స్‌తో అందం, ఆరోగ్యం సొంతం

ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని కోరుకోని వారంటూ ఉండరు. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్‌కు విపరీతమైన ఆదరణ పెరుగుతోంది. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో చిత్తయ్యే రోజుల్లో శరీరంలో పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపే ప్రక్రియ డీటాక్స్ డ్రింక్స్‌తో సాధ్యం కావడంతో వీటిని తీసుకునేందుకు పలువురు ఆసక్తి చేపుతున్నారు.

డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరానికి సహకరించేందుకు మనం తీసుకునే ఆహారంలో మార్పులు తప్పనిసరని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరంలోని కీలక అవయవాలు శుభ్రం అవుతాయి. వందల ఏండ్లుగా డీటాక్సింగ్‌ను ఎందరో అనుసరిస్తున్నారని, ఇది ప్రాచీన థెరపీ అని మ్యాగీ పనెల్ తన బుక్ ది డిటాక్స్ కుక్‌బుక్ అండ్ హెల్త్ ప్లాన్‌లో రాసుకొచ్చారు.

డీటాక్స్ జీర్ణ వ్యవస్థను శుభ్రం చేయడంతో పాటు శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను విసర్జించడంలో సహకరిస్తుంది. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్ ఆదరణ పొందుతున్నాయి. శరీరం నుంచి వ్యర్థాలను తొలగించకుంటే అది కడుపుబ్బరం, గ్యాస్, తలనొప్పి, మలబద్ధకం, చర్మ సమస్యల వంటి పలు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రోజూ డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడం, జీవ క్రియల వేగం పెరగడం, జీర్ణశక్తి మెరుగవడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఇక ప్రతిరోజూ మనం ఎలాంటి డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవచ్చంటే..



**దానిమ్మ జ్యూస్,నిమ్మ, మింట్‌తో కొబ్బరి నీళ్లు,డీటాక్స్ పసుపు టీ,తేనె, నిమ్మ, అల్లం టీ ,ఆరెంజ్, క్యారెట్, అల్లం డీటాక్స్ డ్రింక్ లెమన్, మింట్ డ్రింక్,కీరా, మింట్ డ్రింక్,పింక్ సాల్ట్, అల్లం డీటాక్స్ వాటర్,జీరా వాటర్**

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్‌స్ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**


## ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటానీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.




# ప్రాంతీయ పార్టీలదే పై "చేయి"!




## నేటిధాత్రి,డి.ప్యాక్ Pac solutions MUMBAI సర్వేలో వెల్లడౌతున్న వాస్తవం

హైదరాబాద్,నేటిధాత్రి:
పార్లమెంటు ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్ది కేంద్రంలో ఏ పార్టీ గెలుస్తుందనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. దేశ వ్యాప్తంగా అనేక సర్వేలు జరుగుతున్నాయి. వాటిలో కొన్ని బిజేపి గెలిచే అవకాశముందని, ఎన్డీయే కూటమికి గెలువొచ్చని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. మరికొన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద పార్టీగా అవతరించే అవకాశాలున్నాయంటున్నాయి. అయితే ఇండియా కూటమిలో ఎక్కువ పార్టీలు వుండడం మూలంగా ఆ కూటమే గెలుస్తున్న మాటలు కూడా బాగానే వినిపిస్తున్నాయి. ఇందులో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే మళ్లీ ప్రాంతీయ పార్టీలకు మంచి రోజులు వచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బిజేపి అధికారంలో వున్న రాష్ట్రాలలో పైకి ఆ పార్టీకి మెజార్టీ సీట్లు వచ్చే అవకాశం వుందన్న సంకేతాలు వెలువడుతున్నా, క్షేత్ర స్ధాయిలో పరిస్థితి మరో రకంగా వుందనే వార్తలు వస్తున్నాయి. మొత్తంగా దేశంలోని ప్రాంతీయ పార్టీలకు మళ్లీ పూర్వ వైభవం వచ్చే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బిజేపి కోల్పోయే స్ధానాలలో కాంగ్రెస్ పాగా వేయాల్సిన అవకాశం వున్నా, కూటమి మూలంగా కాంగ్రెస్ పార్టీ చాలా సీట్లు వదులుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. ఎందుకుంటే ఉత్తర ప్రదేశ్ లాంటి రాష్ట్రంలో కాంగ్రెస్ పోటీ చేసే సీట్లను చూస్తేనే అర్ధమౌతోంది. మెజార్టీ సీట్లు సమాజ్‌వాది పోటీ చేస్తుండడం, అఖిలేష్ యాదవ్ ఇచ్చే సీట్లతో కాంగ్రెస్ సర్ధుకోవడం వంటివి కూడా కాంగ్రెస్‌కు నష్టం జరిగే అవకాశం వుంది. కాకపోతే కేంద్రంలో బలమైన కూటమిగా, పెద్ద పార్టీగా కాంగ్రెస్ అవతరిస్తే చాలనుకొని కాంగ్రెస్ సర్ధుకపోయింది. అదే ఇప్పుడు కాంగ్రెస్‌కు అనూలమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒక వేళ యూపిలో సమాజ్‌వాదీ పార్టీ ఓ నలభై ఐద సీట్లు సాధించినా, కేంద్రంలో చక్రం తిప్పే అవకాశం వస్తుంది. అలాగే తృణమూల్ కాంగ్రెస్‌కు ముప్పై సీట్లు వస్తే మమత బెనర్జీ కూడా చక్రం తిప్పేందుకు ముందుకు వస్తుంది. తమిళనాడులో డిఎంకే కనీసం 30 సీట్లు సాదించినా ఆ పార్టీ కూడా కీలకంగా మారే అవకాశం వుంది. ఇలా ప్రాంతీయ పార్టీలు బలం పుంజుకుంటే బిజేపికి పెద్ద దెబ్బ తగులుతుంది. ఈ విషయాన్ని పసిగట్టిన బిజేపి తెలుగుదేశం పార్టీ లాంటి పార్టీలతో పొత్తుకు సై అన్నాయి. అయితే పుణ్య కాలం గడిచిపోయందన్న మాటలే సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇటీవల యూపిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిజేపికి ఘోర పరాభవం ఎదురైంది. అవి పార్లమెంటు ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.

**గతంలో యూపిఏ పదేళ్లు, ఇప్పుడు బిజేపి పదేళ్ల పాలనతో ఇరవై సంవత్సరాలు జాతీయ పార్టీల ఆదిపత్యంతో రాష్ట్రాలలో అభివృద్ధి కుంటుపడిందే వార్తలు వినిపిస్తున్నాయి.**

ముఖ్యంగా దక్షిణాదిన జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు. ఉత్తరాధికిచ్చినన్ని నిధులు, ముఖ్యంగా గుజరాత్ లో జరిగినంత అభివృద్ధి దక్షిణాదిలో జరలేదు. మహారాష్ట్రలో కూడా అభివృద్ధి కుంటుపడిందనే వార్తలు వస్తున్నాయ. అందుకే మూడోసారి బిజేపికి అధికారం కట్టబెడితే ప్రాంతీయపార్టీల మనుగడ కనుమరుగౌతోంది. రాష్ట్రాల ఆత్మగౌరవం దెబ్బతింటుంది. రాష్ట్రాల మధ్య నీటి వాటాలు, నిధుల పంపకాలపై భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యే అవకాశం వుంది. గతంలో ప్రాంతీయ పార్టీలు నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ గా ఏర్పడి ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. ఎన్టీఆర్ హయాంలో ఒకసారి, చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రెండుసార్లు కూటములు ఏర్పడ్డాయి. 2014 ఎన్నికల దాకా ఎన్డీయే కూటమికి చంద్రబాబు నాయుడే చైర్మన్‌గా వున్నారు. మోడీ ప్రభతో చంద్రబాబు ఎన్డీయేకు దూరమయ్యాడు. మళ్లీ ఇటీవల చేరాడు. అప్పుడు అన్ని రాష్ట్రాల ప్రాతినిధ్యం కేంద్ర ప్రభుత్వంలో పెరిగింది. కాని ఇప్పుడు ఏక పార్టీ పాలన వల్ల రాష్ట్రాల భాగస్వామ్యం తగ్గిపోతుంది. నాయకుల మాటలకు విలువ లేకుండాపోతుంది. బిజేపిలో బలమైన నాయకులకు, వారి మాటలకు విలువ లేకుండాపోయింది. బిజేపి పార్టీ అధికారంలో వున్న రాష్ట్రాలకే నిధులు వెళ్తాయన్న ఆరోపణలున్నాయి. కలలు,పగటి కలలు రాజకీయాల్లో కూడా వుంటాయి. అధికారంలోకి వచ్చేది మేమే అని పార్టీలన్నీ చెప్పుకుంటాయి. క్షేత్రస్ధాయిలో ప్రతి సభను చూసి మురిసిపోతాయి. నాయకుల మాటలు నమ్ముతుంటాయి. ప్రచారాలను బాగానే నమ్ముకుంటాయి. కార్యకర్తలు కూడా పార్టీలు అధికారంలోకి రావాలనే కోరుకుంటారు. కాని ప్రజలు ఏమనుకుంటున్నారన్నది మాత్రం ఎవరూ పట్టించుకోరు. కార్యకర్తలు చెప్పిందే నిజమనుకుంటారు. ప్రచారం జరిగిందే వాస్తవమనుకుంటారు. సర్వేలలో తేలిందే జరుగుతుందని విశ్వసిస్తుంటారు. ప్రజల నాడిని మాత్రం ఎవరూ పట్టుకోలేరు. అలా పట్టుకుంటే ఏ పార్టీ ఓడిపోదు. ఏ పార్టీ గెలవదు.

**ప్రతిసారి మేమే గెలుస్తామనుకోకపోతే పార్టీలు మనలేదు. మనుగడ సాగించలేవు.**

అధికారంలోకి రాలేవు. కాని ప్రజలు ఏమనుకుంటున్నారన్న వాటిని పట్టించుకున్నట్లు నమ్మిస్తారే గాని, ప్రజలను ఎప్పుడూ పరిగణలోకి తీసుకోరు. ఎందుకంటే అలా ప్రజల వైపు నుంచి ఆలోచిస్తే ఈ పదేళ్లలో నోట్ల రద్దు జరిగివుండేదికాదు. ప్రజలు ఇబ్బందులు పడాల్సివచ్చేది కాదు. జివిస్టీ తెచ్చేవారు కాదు. పన్నుల బారం ఇంతలా పడుతుందని ఊహించేవారు కాదు. జివిస్టీ తేకముందే జీడిపి ఎక్కువగా వుందన్న వాస్తవాలు అంగీకరించరు. ఇలా చెప్పుకుంటూ పోతే సామాన్యుడు పడుతున్న కష్టాలు నాయకులు పట్టవు. తాము గొప్పగా పాలిస్తున్నామనే అనుకుంటారు. గతంలో వాజ్‌పాయి ప్రభుత్వం కూడా దేశం వెలిగిపోతోందని ప్రచారం చేసుకొని ఓడిపోయింది. ఇప్పుడు కూడా దేశం వికసిస్తోందంటూ బిజేపి ప్రచారం చేసుకుంటోంది. వికసిత భారత్ ప్రచారంతో మూడోసారి అధికారంలోకి వస్తామనుకుంటోంది. యూపిఏ పేరుతో2004 నుంచి 2014 వరకు పదేళ్లు కాంగ్రెస్ పరిపాలన చేసింది. కొంత ప్రతిపక్షాల భయంతో పాలన సాగించింది. తర్వాత 2014లో ఎన్డీయే పేరుతో బిజేపి వచ్చింది. కాని మిత్రపక్షాల మాట పెడచెవినపెట్టింది.. 2019 వరకు చాలా మిత్రపక్షాలును బిజేపి దూరం చేసుకున్నది. ఈ ఎన్నికలలో పేరుకే ఎన్డీయే అయినా 400 సీట్లు సాధిస్తామని చెబుతోంది. అంటే మళ్లీ అధికారంలోకి వస్తే ఆ మిత్రపక్షాలను కూడా బిజేపి మింగేస్తుందని చెప్పడంలో సందేహం లేదు. ఎందుకంటే మహారాష్ట్ర శివసేన పరిస్ధితి ఎలా అయ్యిందో అర్ధం చేసుకోవచ్చు. ఒక దశలో శివసేన మద్దతిస్తే చాలు నాలుగు సీట్లు గెల్చుకుంటామని అనుకున్న బిజేపి, శివసేనను దూరం చేసుకున్నది. శివసేనను చీల్చింది. ఇలా బిజేపి రాజకీయాలను చూసిన ప్రాంతీయ పార్టీలు ఈసారి తమ బలాన్ని పెంచుకోవాలని గట్టిగా ప్రయత్నం చేస్తున్నాయి. ఎలాగైనా కేంద్రంలో ప్రాంతీయ పార్టీల బలం చూపించాలని సంకల్పంతో వున్నాయి. కాని అవి బైటపడడం లేదు. ఎన్నికల్లో బిజేపికి సీట్లు తగ్గితే మాత్రం ఖచ్చితంగా ప్రాంతీయ పార్టీలకు పూర్వ వైభవం రావడం ఖాయం. ప్రాంతీయ పార్టీల నేతలే ప్రధాన మంత్రి అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు. అందుకు సమర్ధవంతమైన నాయకులు అనేక మంది వున్నారు. అందులో అఖిలేష్ యాదవ్, నితీష్ కుమార్, మమతా బెనర్జీ, మాయావతి, స్టాలిన్, కేసిఆర్, చంద్రబాబు నాయుడు, నవీన్ పట్నాయక్ ఇలా చాలా మంది నేతలున్నారు.

**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రూపంలో బిజేపిని ప్రజలు అందలం ఎక్కించారు.**

2014కు ముందు నమో రూపంలో నరేంద్ర మోడీ నామ జపం దేశమంతా చేసింది. నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయితే దేశం ఎంతో ముందుకు వెళ్తుందని అనుకున్నారు. పారిశ్రామికంగా గుజరాత్ మోడల్‌తో దేశమంతా వెలిగిపోతుందనుకున్నారు. అలా ముందు ప్రచారం బాగా చేశారు. దానికి తోడు దేశంలో హైందవం పెరుగుతుందని ప్రజలు ఆశించారు. రామాలయ నిర్మాణం దేశ ప్రజల ఆక్షంగా మార్చుకున్నారు. దాంతో మొదటిసారి బిజేపి రామాలయ నిర్మానంపై వెనుకడుగు వేసినా, రెండోసారి అవకాశం ఇస్తే తప్పకుండా నిర్మాణం చేస్తారని ఆశించారు. బిజేపి దేశ ప్రజలందరి కోరిక తీర్చారు. రామాలయం నిర్మాణం చేశారు. అయోధ్యను సుందరం చేశారు. అయోధ్యకు కొత్త రూపును తెచ్చారు. అయినా బిజేపిలో ఏదో వెలికి కనిపిస్తోంది. రామాలయం నిర్మాణంకు ముందు ఇక బిజేపికి మూడోసారి కూడా ఎదురులేదనుకున్నారు. కాని ఇప్పుడు మాత్రం బిజేపి శ్రేణులు అంత సంతోషంగా లేరు. కారణం ప్రజలకు ధర భారం పెను భారమౌతోంది. నిజానికి నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత ఒక్కొక్క వస్తువు ధర పెరుగుతూ వచ్చింది. దాంతో దేశ ఆదాయం కూడా పెరుగుతూ పోయింది. కాని ప్రజలకేం వచ్చింది? అన్న ప్రశ్నకు సమాధానం లేకుండాపోయింది.

**ఈ పదేళ్ల కాలంలో దేశంలో ఎక్కడైనా ఒక్క సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం చేశారా? అంటే చెప్పలేని పరిస్ధితి.**

గతంలో కాంగ్రెస్ చేపట్టిన భహుళార్ధక సాధక ప్రాజెక్టులను మించిన ఒక్క ప్రాజెక్టైనా బిజేపి నిర్మాణం చేస్తుందని అందరూ ఊహించారు. ఎందకుంటే మన దేశంలో వ్యవసాయక దేశం. విభిన్నమై వాతావరణ పరిస్ధితులు కల్గిన భూభాగం. మన దేశంలో అనేక రకాల పంటలు పండేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. అందుకు అవసరమైన నీట వనరులు కూడా వున్నాయి. డెబ్బై ఏళ్ల స్వతంత్ర భారతావనిలో ఇంకా పూర్తి స్ధాయిలో నీటి వనరులను వినియోగించుకోలేకపోతున్నాం. మన దేశానికి అవసరమైన ఆహర పదార్ధాలను పండించలేకపోతున్నాం. ఆకలి భారతాన్ని దూరం చేయలేకపోతున్నాం. ఏటా కొన్ని లక్షల మంది ఇంకా ఆకలితో చనిపోతున్నారన్న సత్యాన్ని గ్రహించలేకపోతున్నాం. ఉత్తరాధి ప్రజలు ఎక్కువగా తీసుకునే పప్పులను కూడా విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటే తప్ప పూట గడవని పరిస్ధితుల్లో వున్నాం. సరే ఆహార పరిస్దితులు ఇలా వున్నా, పారిశ్రామిక పురోగతి ఏమైనా పెరిగిందా? అంటే దేశంలో నిరుద్యోగం పదేళ్లలో ఎన్నో రెట్లు పెరిగింది. ఉత్తరాది నుంచి ఎంతో మంది యువత దక్షిణాదికి చేరుకొని వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. రైల్ మిల్లుల్లో కూలీ పని చేస్తున్నారు. నిర్మాణ రంగంలో పనులు వెతుక్కుంటున్నారు. దేశం వికసిస్తుందంటే, ఇలా వలసలు ఎందుకు పెరుగుతున్నాయి? యువతకు భవిత శూన్యమెం దుకౌతోంది. పల్లెల్లో వికాసం ఎందుకు కనుమరుగౌతోంది. పాడి పంటలు పండాల్సిన చోట ఎండిపోయిపోయి మోడువారిపో తున్నాయి. పారిశ్రామిక ప్రగతిలోనైనా దేశం పరుగులు పెడుతోందంటే, ఉత్తరాది నుంచి కొన్ని లక్షల మంది నిత్యం దక్షిణాదికి కూలీకి వస్తున్నారు. విద్య రంగాలలో వచ్చిన మార్పు లేమీ లేదు. వైద్య రంగం ఎంతపురోభివృద్ధి జరిగినా, పేదలకు నాణ్యమైన వైద్యం చౌకగా అందుబాటులోకి రాలేదు. కేంద్రం దేశ వ్యాప్తంగా ఉచిత వైద్యం అనుకున్నంత మేర అందుబాటులోకి తేలేదు. పైగా డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేసి, ప్రజల సంపాదనను సగం పీల్చుకునేలా చేస్తున్నాయి. ఇవన్నీ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపుతాయని చెప్పడంలో సందేహం లేదు. ప్రాంతీయ పార్టీలకు మంచి రోజులు వస్తాయన్న సూచనలే కనిపిస్తున్నాయి. నేటిధాత్రి దినపత్రిక, డీప్యాక్ సర్వేలు కూడా ఇదే చెబుతున్నాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999